




నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

బుధవారం
5-02-2025
పేజీలు 12

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


# అరసవల్లిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

## సూర్యనారాయణ స్వామి నామస్మరణతో మార్మోగిన అరసవల్లి -తొలి దర్శనం చేసుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు







**శ్రీకాకుళం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం, అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇక కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజ రూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలి వచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయన్నారు. మూడు రోజుల పాటు జరుగు తున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్ట ణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయు డు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నా రన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వం తో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడు కోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు. కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసి న ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, శాసన సభ్యులు గొండు శంకర్, బగ్గ రమణ మూర్తి, గౌతు శిరీష, మామిడి గోవింద రావు, జిల్లా కలెక్టర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి దర్శించుకున్నారు.

**పోటెత్తిన భక్త జనం ..**

కాగా క్షీరాభిషేకం కోసం భక్తులు బారులు తీరారు. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పించనున్నారు. ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయా నికి భక్తులు భారీగా తరలి వచ్చారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

## సూర్యనారాయణ స్వామి వారి దర్శనం కొందరికే..!

### వెనుదిరిగిన అరసవల్లి స్థానిక ప్రజలు - పనికిరాని పాసులిచ్చారంటూ ఆవేదన

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్** వెలుగుల ఆదిత్యునికి నీరాజనం పట్టిన భక్తులు.. సోమవారం అర్ధ రాత్రి నుండే స్వామి వారి దర్శనం కోసం క్యూ లైన్‌లో వేచి, దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగాకుండా అధికారులు చేపట్టిన పర్యవేక్షణ స్పష్టంగా కనిపించింధి. ముఖ్యంగా కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారి, ఉప అధికారి, ఎస్పీ, డిఎస్పీ ఇలా అందరూ గత నెల రోజుల నుండి కష్టపడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తులు తీసుకొని ఆడంబరంగా నిర్వహించారు. అయితే అరసవల్లి, శ్రీకాకుళం స్థానికే తరులకు దర్శనభాగ్యం మాత్రం అంతంత మాత్ర మేనని చెప్పాలి. అధికారులు ఆల్ ప్లేసెస్ అంటూ కొంతమందికి కొన్ని పాస్ లు ఇవ్వగా, వారిక ప్రవేశం మాత్రం ఇవ్వలేదు కదా, ఈ పాసులు పోలీస్‌లు చెల్లవని చెప్పటంతో నిరాశగా వెను దిరగటం కొంత వరకు ఇబ్బంది కలిగించింది. అలాగే కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి ఆహారం, పులిహోర, వాటర్, మజ్జిక, ఉచిత అంబులెన్సు సర్వీస్, చక్రాలకుర్చీలు, వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలను నిర్వహించటంలో భాగమై తమవంతు

మిగతా 2లో

## విఎంఆర్డీఏ ద్వారా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్:** విజయనగరం కార్పొరేషన్ పరిధిలో పలు రహదారులు పార్కు ల అభివృద్ధిని విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ అయిన వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా చేపట్టడానికి ప్రతిపాదనలు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెడ్కర్ తెలిపారు. మంగళవారం ఆయన ఛాంబర్ లో వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తో చర్చించారు. స్థానిక ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ నుండి ధర్మపురి, ఐనాడా వరకు , జె.ఎన్.టి.యు మెడికల్ కాలేజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రింగ్ రోడ్డు వద్ద పి.ఎస్ ఆర్ పార్కు, అయ్యన్నపేట వద్ద పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆనందగజపతి ఆడిటోరియం ఆధునీకరణ, ఆడిటోరియం వద్ద డిజిటల్ లైబ్రరీ, స్టడీ సెంటర్, కమర్షియల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ మురళి పాల్గొన్నారు.

## సి.ఐ.ఎస్.ఎఫ్‌ను తొలగించడం సరికాదు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్** విశాఖ ఉక్కు కర్మాగారం లో అతి కీలక మైన సీ ఐ ఎస్ ఎఫ్ కు చెందిన 438 మంది సిబ్బంది ని తొలగించడం సరైంది కాదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ ,పోరాట కమిటీ నేత వర సాల శ్రీనివాస్ రావు అన్నారు . ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కూర్మ న్న పాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు మంగళ వారం 1454 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఎల్.ఎం ఎం ,ఎం ఎం ఎస్ ఎం , ఎస్ టి ఎం విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ, వర సాల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ పై స్పష్ట మైన వైఖరి ప్రకటించకుండా ద్వంద వైఖరి అవలంభిస్తోందని అన్నారు .ఇప్పటికే ఉక్కు ఉద్యోగుల తొలగింపు లో బాగంగా వీ ఆర్ ఎస్ ప్రకటించిందని అన్నారు . నిన్నటికి నిన్న ఉక్కు లో ఎంతో కీలక మైన సి ఐ ఎస్ ఎఫ్ సిబ్బందిని 438 మందిని తొలగించారని విమర్శించారు . ఉక్కు ఉద్యోగులకు 5నెలలు గా వేతనాలు చెల్లించక పోయినా ,ఉద్యోగులు అంకిత భావంతో ఉక్కు ఉత్పత్తి లో నిమగ్న మవుతున్నారని అన్నారు . ఉక్కు కర్మాగారం అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తున్న ఉద్యోగులకు జీతాలు సకాలం లో చెల్లించ కుండా ,పేర్దంటేజీల రూపం లో జీతాలు చెల్లించడం దుర్మార్గమన్నారు . ఉక్కు లో సి ఐ ఎస్ ఎఫ్ స్థానం లో హెూం గార్డులు లను నియమిస్తే ఉక్కు లో అవినీతి, అక్రమాలు పెరిగే అవకాశం ఉందన్నారు . ఉక్కు సి. ఐ ఎస్ ఎఫ్ వద్ద అధునాతన ఆయుధాలతో పాటు ఉక్కు రక్షణ కు ఎంతోకీల కంగా విధులు నిర్వహిస్తారని అన్నారు . తక్షణమే ఉక్కు యాజమాన్యం తప్పుడు నిర్ణయాలు మానుకొని ఉక్కు ప్రగతికి కృషి చేయాలని డిమాండ్ చేసారు. ఇంకా ఈ దీక్షల్లో ఏ. ఐ టి యూ సి నాయకులు డి. దేముడు , ఎం .త్రినాధ్ , జి. ఆనంద్ , ఎం.కె వి రాజేశ్వర్ రావు , నంబారు సింహాద్రి , పోరాట కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు ప్రతిపాదనలు

### లక్ష్యాలను సాధించకుండా కథలు చెప్పొద్దు :జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్** లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు నీడతోటలు పెంపకానికి ప్రతిపాదనలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ అన్నారు. రానున్న ఐదేళ్లో లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశించారని స్పష్టం చేసారు. ప్రతీ సంవత్సరం 20 వేల ఎకరాల్లో కాఫీని విస్తరించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో నిర్దేంచిన పనులు పూర్తి చేయకుండా కథలు చెప్పొద్దని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు పురోగతిపై అసంతృప్తి వ్యక్తం చేసారు. మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖ, పౌర సరఫరాలు, సెరీకల్చర్ అధి కారులతో వీడియో కాన్ఫరెన్సులో సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటపాక,పాడే, కొయ్యూరు, రాజ వొమ్మంగి, గంగ వరం, కొయ్యూరు, అడ్డతీగల, వి. ఆర్.పురం మండలల్లో ఫారం పాండ్స్ లక్ష్యాలు అధిగమించాలన్నారు. రబీ సీజన్ ఇ క్రాప్ బుకింగ్ చేయాలని అన్నారు. వ్యవసాయ, ఉద్యానవన విభాగంలో 98 శాతం ఈ క్రాప్ బుకింగ్ చేసారని అన్నారు. క్రాప్ బుకింగ్ చేసిన మేరకు అథెంటికేషన్ పూర్తి చేయాలని చెప్పారు. వరి, రాజ్మా పంటలకు ఇకెవైసీ వేయించాలని సూచించారు. పి. ఎం.కిసాన్ వెరిఫికేషన్ పక్కాగా చేయాలని ఆదేశించారు. రెండు

మిగతా 2లో

## ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మూడు నామినేషన్లు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్** ఉత్తరాంధ్ర పరిధిలోని విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి మంగళవారం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. 3వ తేదీన నోటిఫికేషన్ వెలువడిన తొలి రోజు ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు. రెండో రోజు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన కార్యాలయంలో సంబంధిత పత్రాలను సమర్పించారు. అనంతరం ఆర్వో సమక్షంలో ప్రమాణం చేశారు. ఏపీటీఎఫ్ మద్దతుదారుగా బరిలోకి దిగిన పాకలపాటి రఘువర్మ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను అందజేయగా, కోసూరు రాధాకృష్ణ, సత్తలూరి శ్రీరంగ పద్మావతి ఒక్కో సెట్ పత్రాలను ఆర్వోకు సమర్పించారు. రఘువర్మ వెంట ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఇతర మద్దతుదారులు హాజరయ్యారు. ఏఆర్వో బీహెచ్ భవానీ శంకర్, నోడల్ అధికారి దయానిధి, ఎన్నికల సెల్ అధికారులు సంబంధిత సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి అభ్యర్థులకు సహాయ సహకారాలు అందజేశారు.

## సూర్య దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం

### భీమిలి ఎమ్మెల్యే గంటా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్** సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలోని సూర్య భగవానుడి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. కృష్ణాపురం గోశాల సమీపంలోని సూర్యనారాయణ స్వామి వారిని రథసప్తమి సందర్భంగా మంగళవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019లో తాను మంత్రిగా ఉన్నప్పుడు స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. రథసప్తమి రోజునే కాకుండా ఆదివారాల్లో కూడా భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటోందని, రద్దీకి తగ్గట్టు సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. పూర్తి స్థాయి సూర్య దేవాలయంగా తీర్చి దిద్దుతామని హామీ ఇచ్చారు. సూర్య భగవానుడి దర్శనానికి వచ్చిన గంటా శ్రీనివాసరావుకు ఏ.ఈ.ఓ. ఎన్.ఆనంద్ కుమార్, ప్రొటోకాల్ సూపరింటెండెంట్ విక్రమ్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.



## 12వేల మంది విద్యార్థులతో యోగాసనాలు



**పాడేరు, ఫిబ్రవరి 4, మేజర్‌న్యూస్** వచ్చేనెల 8 వ తేదీన 12 వేల మంది విద్యార్థులతో యోగాసనాలు నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు సహాయ గిరిజన జి.మాడుగుల, హుకుంపేట, అరకు వ్యాలీ మండలాల సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో యోగాసనాల వలన కలిగే ప్రయోజనాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా వలన ప్రయోజనాలపై ప్రధానోపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు, ఎటిడబ్ల్యూ ఓ లను అడిగి తెలుసుకున్నారు. యోగాసానాలు నేర్చుకున్న విద్యార్థుల ఆరోగ్యం, మానసిక స్థితిపై ఆరా తీసారు. యోగా నేర్చుకున్న విద్యార్థులు, నేర్చుకోని విద్యార్థులకు గల వ్యత్యాసాలను అడిగి తెలుసుకున్నారు. యోగాసనాలకు ముందు తరువాత విద్యార్థుల ఆరోగ్యంపై నివేధించాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో వారానికి రెండు సార్లు యోగాసనాలు నిర్వహించాలని సూచించారు. పరీక్షలే జీవితం కాదని ఒక సారి పరీక్ష తప్పిపోయినా మళ్లీ పరీక్షలు రాయవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. పరీక్షలు తప్పితే తీసుకోకూడదన్నారు. మెలగాలన్నారు. విద్యార్థులు తొందపాటు నిర్ణయాలు ఉపాధ్యాయులు విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, సబ్కలెక్టర్ శౌర్యమన్ పటేల్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజనిపాడేరు, యోగాగురు పతంజిలి శ్రీనివాస్, జి. మాడుగుల హుకుంపేట, అరకు వ్యాలీ మండలాల సహాయ గిరిజన సంక్షేమాధికారులు, ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణ స్వామి వారి..

(మొదటి పేజీ తరువాయి)

సహాయసహకారాలు అందించారు. వారికి కూడా దర్శనభాగ్యం లేదనే చెప్పాలి. ఏది ఏమైనప్పటికీ అరసవల్లి సూర్యనారాయణ మూర్తి స్వామి వారి రథసప్తమి పండుగను, రాష్ట్ర పండుగగా గుర్తించిన ప్రభుత్వానికి జేజేలు. అందుకు తగ్గట్టే ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, నృత్యాలు, బుర్రకథలు, కచేరీలు, హెలికాప్టర్ విహంగం, జబర్దస్త్, మంగ్లీ, ఇతర నాటకాలతో అందరినీ పులకింపు చేసిన అధికారులకు నిజంగా ధన్యవాదాలుచెప్పాలి. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దారు. కొంతమంది పత్రికా ప్రతినిధులు మాత్రం నిరాశ చెందారు. అక్రెడేషన్ ఉన్నవారికే పాస్ లు జారీ చెయ్యటం , మిగతావారు పత్రికా ప్రతినిధులు కారని సూటిగా చెప్పకనే చెప్పేసారు. చివరిగా రథసప్తమి వేడుకలు, రాష్ట్ర పండగకు తగ్గట్టే జరిగాయి.

## లక్ష ఎకరాల్లో కాఫీ విస్తరణకు ప్రతిపాదనలు



(మొదటి పేజీ తరువాయి)

వారాల్లో ఇ కేవైసీ, ఇ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలన్నారు. కూన వరం, చింతూరు మండలాల్లో ఉద్యానవన నర్సీలు పెంపకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను అమలు చేయాలని పేర్కొన్నారు. పాడేరు, రంపచోడవరం డివిజన్లలో వెదురు నర్సరీలు ఏర్పాటు చేయాలన్నారు. ముంచంగి పుట్టు మండలంలో కేజ్ కల్చర్ రెన్యువేషన్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మరింత మల్బరీ సాగు విస్తరించాలని చెప్పారు. 200 ఎకరాలలో మల్బరీ సాగు లక్ష్యంగా నిర్దేశించగా 130 ఎకరాల్లో పూర్తి చేసారని, మిగిలినవి వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. షెడ్ల నిర్మాణాలకు కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. 25700 టన్నులు ధాన్యం 100 టన్నులు రాగులు టన్నులు సేకరణ చేసారన్నారు. మిగిలిన లక్ష్యాలను అధిగ మించాలన్నారు. ఈ వీడియో- కాన్ఫరెన్సులో రంపచోడవరం పి. ఓ కె సింహాచలం వర్చువల్ గాను జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.నంద్, జిల్లా ఉద్యానవన అధికారి ఎ. రమేష్ కుమార్ రావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, జిల్లా సెరీకల్చర్ అధికారి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 4.67 కోట్లతో సాంఘిక సంక్షేమ హాస్టల్ రిపేర్ వర్క్స్ డి ఎస్ డబ్ల్యూ రామానందం

**లక్కవరపుకోట, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:** జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్స్ 30 ఉండగా వీటిలో 23 హాస్టల్స్ రిపేర్ పనుల నిమిత్తం ప్రభుత్వము 4.67 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రామానందం తెలిపారు మంగళ వారం ఎల్ కోట ఎస్ సి బాలుర హాస్టల్ లో పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో అయన ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్బంగా అయన విద్యార్థులకు చదువు యొక్క విలువను అంబేద్కర్ చదువుకు ఎందుకు అంత విలువ ఇచ్చారో తెలియజేసారు కులము మతము ప్రాంతానికి సంబంధం లేకుండా ఎవరు నేర్చుకోవాలన్నా చదువు వస్తుంది అని పేదరికాన్నీ జయించాలి అంటే నిన్ను నువ్వు నిరూపించుకోవాలి అంటే చదువు ఒకటే ఆయుదంగా అయన పేర్కొన్నారు పదవ తరగతిలో విద్యార్థులు అందరూ మంచి ఫలితాలు సాధించాలని



సూచించారు జిల్లాలో 14 ప్రీమెట్రిక్ 16 పోస్టుమెట్రిక్ హాస్టల్ లో 2200 మంది విద్యార్థులు ఉండగా వీరందరికి అవసరమైన టవల్స్ గ్లాసులు పెట్టెలు ఫర్నేచర్ స్టేషనరీ వంటసామగ్రీ కొత్తవి వచ్చాయని అలాగే జిల్లాలో గల 4838 మంది పోస్ట్ మెట్రిక్ విద్యార్థులలో ఎస్ టి విద్యార్థులకు 100% ఎస్ సి విదాయర్థులకు 40% బి సి విద్యార్థులకు 25% స్కాలర్ షిప్ లు మొదటి విడత ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు వీరిలో ఒక ఎస్ సి విద్యార్థులకు మాత్రమే స్టూడెంట్ మదర్ అకౌంట్ లో పడ్డాయని ఎస్ టి బి సి విద్యార్థుల డబ్బులు కాలేజీ యాజమాన్యాల అకౌంట్ లో పడ్డాయన్నారు పదవ తరగతి విద్యార్థులు కోసం అల్ ఇన్ వన్ గ్రామర్ పుస్తకాలు పంపినీ చేశామన్నారు వివిధ పాఠశాలాల నుంచి డి ఈ ఓ ఆదేశాల మేరకు స్పెషల్ తరగతుల కోసం వచ్చిన ఉపాధ్యాయులు హాస్టల్ ట్యూటర్ లు విద్యార్థులు మంచి ఫలితాలు సాదించేందుకు కావలసిన మెళుకువలు నేర్పించారు ఈ కార్యక్రమం లో ఎల్ కోట వియ్యంపేట విజయనగరం హాస్టల్ వార్డెన్ లు పాల్గొన్నారు.

# సంస్కరణలతో పోస్టులు రద్దుకు అవకాశం

### -ఎస్ టి యు అధ్యక్షులు రమణ

**ఆమదాలవలస, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్**

పాఠశాల విద్యాశాఖలో ప్రభుత్వం సంస్కరణ చేపట్టేందుకు ముందుకు వచ్చిందని, ఈ సంస్కరణలన్ని పోస్టులు రద్దు చుట్టూ తిరుగుతున్నాయని ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు సింగిపురం వెంకటరమణ అన్నారు. ఆమదాలవలస ఎం ఆర్ సి భవనం వద్ద మంగళవారం ఎస్టీయు నాయకులు ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు ఉర్దూ కవి, ప్రముఖ కార్మిక నాయకుడు, మాజీ శాసన సభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులుగా పనిచేసిన ఉపాధ్యాయ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన దివంగత మఖ్దూం మొహియుద్దీన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్బంగా ఎస్.వి. రమణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల నిబద్ధతతో రాజీలేని పోరాటం చేసి మొహియుద్ధిన్ స్ఫూర్తిని కొనసాగించాలని ఎస్టీయు సంఘ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. పాఠశాల విద్యా శాఖలో గత కొన్ని సంవత్సరాలుగా సంస్కరణల పరంపర కొనసాగుతున్నాయని అయితే ఈ సంస్కరణలన్నీ ప్రభుత్వ పాఠశాలల బలోపేతా నికి కాకుండా ఏరకంగా ఎక్కువ పోస్టులు




మిగులుగా ఉంటాయనే ఆలోచనతోనే సంస్కరణలు చేపడుతున్నారని నేడు జరుగుతున్న విద్యార్థులు మ్యాపింగ్ ను ఉదాహరణగా చెప్పవచ్చు అన్నారు. మోడల్ ప్రైమరీ పేరుతో పాఠశాలల సంఖ్యను కుదిస్తున్నారని, ఉన్నత పాఠశాలలగా ఉన్నతీకరన పేరుతో వేల సంఖ్యలో ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేసేందుకు రంగం సిద్ధం చేశారని ఇది ఎంత మాత్రం పాలక వర్గానికి తగదని ఈ రకంగా విద్యార్థుల మ్యాపింగ్ పూర్తి చేస్తే ఏకోపాధ్యపాఠశాలలు పెరగనున్నాయని విద్యార్థుల ప్రగతి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో విద్యార్థుల మ్యాపింగ్ విషయంలో ఉపాధ్యాయ సంఘ నాయుకుల అభిప్రాయాలను తీసుకోవాలని అధికారులకు కోరారు. ఏపీ మోడల్ స్కూల్స్, కేజీబీవీ, వంటి పాఠశాలలో ఇంటర్మీడియట్ తరగతులను కొనసాగిస్తున్న అప్పుడు హైస్కూల్ ప్లస్ విషయంలో ఎందుకు రద్దు దిశగా ఆలోచన చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జి. రమణ సభ్యులు పి.రామకృష్ణ,బి. రమేష్, బి. శ్రీనివాసరావు, జి. నరేష్,ఎస్. శ్రీనివాసరావు, బి. మన్మధరావు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత సహాయంతో విశ్రాంతి షెడ్ నిర్మాణం..



**ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్**

ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో యువత ఆధ్వర్యంలో సొంత డబ్బులు వెచ్చించి గ్రామస్తులు విశ్రాంతి తీసుకునేందుకు పాత కాలనీ సమీపంలో షెడ్ నిర్మాణం చేపట్టారు. గ్రామస్తులు మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో కూర్చునేందుకు వీలుగా నిర్మాణం చేపట్టారు. పెద్దల ప్రోత్సాహంతో యువకులు చందాలు వేసుకొని లక్ష రూపాయలు పోగుచేసి నిర్మాణం చేపట్టారు. పండుగలు, పర్వదినాల్లో అంతా ఒకచోట కూర్చుని మాట్లాడేందుకు వీలుగా ఈ నిర్మాణం చేసినట్టు యువకులు తెలిపారు. పి. రామ్మోహనరావు, చింతాడ వెంకటరమణ, గోవిందరావు, డి. సీతారాం తో పాటు యువత అంతా ఐక్యంగా యువత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ విశ్రాంతి షెడ్డును రథసప్తమి సందర్భంగా గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రారంభించారు.

# ఆరేళ్ళగిరిజన విద్యార్థికి గోల్డ్ మెడల్ సాధించడం అభేద్యం

### పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి



**సీతంపేట, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్**

సీతంపేట మండలం పెద్దూరు గ్రామానికి చెందిన ఆరిక యగ్నిక్ అనే ఆరేళ్ల గిరిజన విద్యార్థి అంతర్జాతీయ కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడు. విశాఖపట్నం పోర్ట్ స్టేడియంలో నిర్వహించిన 8వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో పెద్దూరు గ్రామానికి చెందిన ఆరిక యగ్నిక్ ప్రథమ స్థానం సాధించి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ క్రీడాకారుడిని మంగళవారం ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ విశాఖపట్నంలో జరిగిన పోటీల్లో భూటాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక వంటి దేశాల క్రీడాకారులతో పోటీపడి గోల్డ్ మెడల్ సాధించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ కోచ్ తోట సింహాచలం, కోచ్ ఆరిక సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి

### డీడీ అన్నదొర



**సీతంపేట ఫిబ్రవరి 4మేజర్ న్యూస్**

ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం పెట్టాలని ఐటిడిఏ డీడీ అన్నదొర అన్నారు. మంగళవారం ఆయన సీతంపేట మండలంలోని ముత్యాలు ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిడి మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా స్టోర్ రూమ్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో కోటిబాబు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ కోటలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కేంద్రాన్ని పరిశీలించిన ఆర్ డి ఓ



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబందించి ఎల్ కోట జడ్పీ హై స్కూల్ లో కేటాయించిన పోలింగ్ కేంద్రం 73 ను ఆమె మంగళ వారం ఎల్ కోట తహసీల్దార్ ప్రసాద రావు తో కలిసి విజయనగరం ఆర్ డి దాట్ల కీర్తి పరిశీలించారు ఈ సందర్బంగా ఎన్నిక సమయములో ఓటర్లకు ఇబ్బంది లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె తహసీల్దార్కి పలు సూచనలు చేసారు.

# కళింగపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి




**గార , ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్:**

విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి కళింగపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి,సిబ్బందితో మాట్లాడి భద్రతా దృష్ట్యా తీర ప్రాంత ముందస్తు సమాచార సేకరణ విషయమై ఆరా తీసి తీరా ప్రాంతంలో గస్తీ పెంచుతూ భద్రత పర్యవేక్షించాలని అధికారులను సూచించారు. సముద్రతీర ప్రాంతంలో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పై నిఘా పెట్టాలన్నారు.సిబ్బంది, వివరాలు ,పనితీరుపై ఆరా తీసి ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

### రథసప్తమి సందర్భంగా సూర్య నారాయణ స్వామి వారిని

# దర్శించుకున్న ప్రముఖులు

**శ్రీకాకుళం,ఫిబ్రవరి,4, మేజర్ న్యూస్:**

రాష్ట్ర స్థాయి రథసప్తమి వేడుకల్లో భాగంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు. శ్రీ సూర్య నారాయణ స్వామి వారిని దర్శించుకున్న వారిలో ప్రముఖులు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహా దారు కృష్ణ భాష్కర్, జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసినాయుడు, శాసన మండలి సభ్యులు నర్తు రామారావు, శాసన సభ్యులు కూన రవి కుమార్, శాసన సభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, పాలకొండ మాజీ శాసన సభ్యులు విశ్వాసరాయి కళావతి, తదితరులు ఉన్నారు.



### ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రథసప్తమి వేడుకలు సందర్భంగా

# భక్తులకు పులిహోర మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్:**

ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రథసప్తమి వేడుకలలో భాగంగా సూర్యనారాయణ స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు . సుమారు 5000 మంది భక్తులకు పులిహోర, వాటర్ ప్యాకెట్, మజ్జిగ లను అందు చేశారు. కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది రథసప్తమి రోజున తన వంతు భక్తులకు ఏదో ఒక విధంగా సేవ చేయడం ఆనవాయితని ఆయన తెలిపారు..



# రథసప్తమి సందర్భంగా భక్తుల మనోభావాలు స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్**



అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామివారి జయంతిని పురస్కరించుకుని జరుగుతున్న రథసప్తమి వేడుకలు గత ఎన్నడూలేని విధంగా భక్తుల మనోభావాలు సంతృప్తికరంగా జరిగే విధంగా స్వామి వారి దర్శనాలు కలుగుతున్నాయని భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ స్వయంగా భక్తులతో మమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకొని వారితో పాలుపచుకోవడం భక్తుల ఆనందానికి అవదుల్లేకుండా ఉన్నాయి. ఏ శాసనసభ్యులు చేయలేని విధంగా స్వయంగా ద్విచక్ర వాహనం బుల్లెట్ పై పర్యవేక్షించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసి భక్తులను సంతృప్తి పరచడంలో సఫలీకృతమయ్యారు. సూర్య మహల్ జంక్షన్ నుంచి అటు ఇంద్ర పుష్కరిణి ,దేవాలయం చుట్టూ ప్రాంతాలు కూడా స్వయంగా పర్యవేక్షించి భక్తులకు ఏ విధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర పండగ రథసప్తమి వేడుకలు జరగడం కూటమి ప్రభుత్వంలో ఈ నియోజకవర్గానికి ఇటువంటి శాసనసభ్యులు ఉండడం ఎంతో గర్వకారణమని ఎన్నిసార్లు అయినా ఇటువంటి ప్రజానాయకుడు ఉండాలని భక్తులు బాహాటంగా చెబుతున్నారు. ప్రజల కష్ట సుఖాలు స్వయంగా తెలుసుకునే వాడే నాయకుడని అటువంటి నాయకత్వ లక్షణాలు శంకర్ లో ఉన్నాయని ఇటువంటి ఉత్సవాలు గత ఎన్నడూ లేనంత విజయవంతమయ్యాయని ఇప్పుడు దేవాలయానికి ఒక కొత్త శకం మొదలైందని భక్తులు అంటున్నారు. భక్తులు చెంతకు స్వయంగా వెళ్లి వివరాలు తెలుసుకోవడం అందరిని ఆశ్చర్యపరిచింది అన్నదానం మౌలిక సదుపాయాలు మంచినీటి సదుపాయం ఇలా ప్రతి విషయం స్వయంగా తెలుసుకుని వారి సంతృప్తిని పొందారు. పట్టణంలో ఇటువంటి కార్యక్రమానికి శాసనసభ్యులు ఇలా పర్యవేక్షించడం ఇదే తొలిసారి భక్తులందరూ పూర్తి నమ్మకంతో శంకర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు రథ సప్తమి. వేడుకలు పూర్తిస్థాయిలో విజయవంతం అవడంతో గొండు శంకర్ అధికారులకు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి రాష్ట్ర పండుగ మూడు రోజులపాటు విజయవంతం కావడం ఎంతో గొప్ప విషయం అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పీయూసీ కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

**ఆమదాలవలస రూరల్, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వరంగ సంస్థల కమిటీ (పీయూసీ) ఛైర్మన్‌గా ఆముదావలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌ని నియమించినట్లు మంగళవారం ప్రభుత్వం అధికారికంగా తెలియజేయడంతో పలువురు టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న రవికుమార్ కు ఇటువంటి బాధ్యతను అప్పగించడం వలన ఎంతో బాధ్యతతో పనిచేస్తారని తెలియజేశారు. రవికుమార్ ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నూక రాజు, నారాయణపురం ఆనకట్ట ఛైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, ఇతర నాయకులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బాధ్యతను అప్పగించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం నారా చంద్రబాబునాయుడుకు ధన్యవాదములు తెలియజేశారు.

# ఆరోగ్య ప్రధాత దర్శనం ఆనందదాయకం

**నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి.**



నరసన్నపేట ,ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :

ఆరోగ్య ప్రధాత దర్శనం ఆనంద దాయకంగా ఉందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.ప్రభుత్వం రాష్ట్ర పండగగా రథసప్తమి వేడుకలు ప్రకటించిన మొదటి సంవత్సరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం వేకువజామున నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కుటుంబ సభ్యులతో కలిసి నిజరూప దర్శనం తిలకించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రథసప్తమి రాష్ట్ర పండుగగా చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామివారి నిజరూప దర్శనం దర్శించడానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తారని, భక్తుల సౌకర్యర్థం జిల్లా యంత్రాంగం ఘనంగా ఏర్పాటు చేశారని, అంతే కాకుండా నగర సుందరికరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీనివాసునాయుడుకు మద్దతుగా ప్రచారం

**-మొదటి ప్రాధాన్యత ఓటును వేసి శ్రీనువాసునాయుడును గెలిపించాలి -ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ ప్రగతి సంపాదకులు జి సత్యనారాయ ణ,రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ రావు...-పి ఆర్ టి యు మండల శాఖ ప్రధాన కార్యదర్శి బొత్స రవికుమార్, కల్లూరి రవీంద్ర...**





గరుగుబిల్లి, ఫిబ్రవరి 4 ,మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న గాదే శ్రీనివాసునాయుడుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) ఉపాధ్యాయ ప్రగతి సంపాదకులు జి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధను%శీ%జయరావు, పి ఆర్ టి యు మండల శాఖ ప్రధాన కార్యదర్శి బొత్స రవి కుమార్ ,కార్యవర్గ సభ్యులు కల్లూరి రవీంద్రలు కోరారు. మండల పరిధి లోని రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉత్త రాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న గాదె శ్రీనివాసునాయు డుకు మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉపా ధ్యాయులు ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న గాదె శ్రీనివాసులునాయు డుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు.

# నాగూరు జడ్పీ హైస్కూల్ కు కంప్యూటర్ అందజేత

**-అందజేసిన పార్వతీపురం ఐడిబిఐ బ్యాంక్ సిబ్బంది -అభినందించిన సర్పంచ్ కేతి రెడ్డి శిరీష, ఎస్ ఎమ్ సి చైర్మన్ గౌరీశ్వరి. -సేవా రంగంలో ఐడిబిఐ బ్యాంకు ముందుకు రావడం అభినందనీయం.. సర్పంచ్ శిరీష**



గరుగుబిల్లి, ఫిబ్రవరి4, మేజర్ న్యూస్:

విద్యార్థులు చక్కగా చదువుకుని ఇటు తాను చదువుకున్న పాఠశాలకు అటు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఐ డి బి ఐ బ్యాంకు జనరల్ మేనేజర్ కన్వదేవ్ దాస్ అన్నారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాదాపు 50 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్ తో పాటు,ప్రింటర్ ను పాఠశాల సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జనరల్ మేనేజర్ కన్వ దేవ్ దాస్ మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఈస్థాయికి రావడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. గ్రామపంచాయతీ సర్పంచ్ కేతిరెడ్డి శిరీష మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంకు వ్యాపార పరంగానే కాకుండా సేవా రంగంలో ముందు ఉండడం అభినందనీయమని తెలిపారు. ఐడిబిఐ బ్యాంక్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సర్పంచ్ శిరీష ఈ సందర్భంగా బ్యాంకు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ సహాయ జనరల్ మేనేజర్ కిరణ్ పార్వతీపురం ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ నవీన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ లావేటి గౌరీశ్వరి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ రాజేశ్వరరావు, గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కేతిరెడ్డి అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీవెంకటేశ్వరస్వామి నూతన ఆలయ పున:ప్రతిష్ట కార్యక్రమం

**-విగ్రహ పున:ప్రతిష్ట మరియు కుంభాభిషేక, వార్షిక కళ్యాణ మహోత్సవంలు-శ్రీమదభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామివారి ఆశీస్సులతో కార్యక్రమం -తోటపల్లి ఈవో వివి సూర్యనారాయ ణ వెల్లడి -దేవాదాయశాఖ ఆధ్వర్యంలో డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వ యంతో కార్యక్రమం -నేటి నుండి 8వతేదీ వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు**









గరుగుబిల్లి, ఫిబ్రవరి4, మేజర్ న్యూస్:

ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి వెలసిన స్వయంభూ శ్రీపద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి నూతన ఆలయ మరియు విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమములు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈమేరకు బుధవారం నుంచి ఈ నెల 7వ తేదీ వరకు జరగనున్న శ్రీవెంకటేశ్వర స్వామి నూతన ఆలయ%శీ% మరియు, విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమంకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశా మని దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ తెలి పారు. బుధవారం ఉదయం విశ్వక్సే నపూజ, పుణ్యాహవాచనం, ప్రాయశ్చిత్తం ,రుత్విగ్వరుణ, దీక్షా వస్త్ర కంకణధారణ, మృత్యంగ్రహణం, తదితర పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అదేవిధంగా సాయంకాలం యాగశాల ప్రవేశం, అంకురారోపణ, ధ్వజారోహణం, వాస్తుహోమం, దేవతాపానం, పర్య గ్నికరణం, బింబశోధనం, నీరాజనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వ హించడం జరుగుతుందన్నారు.6 వ తేదీన సుప్రభాతసేవ ,విష్ణు సూక్త పారాయణం, సేవాకాలము, ద్రవిడ ప్రబంధం, మండపారాధనలు, మూర్తి ప్రబంధం ,మూర్తి కుంభారాధన, అగ్ని ప్రతిష్టాపన, పంచగవ్యాధి వాసం, హోమములు, క్షీరాధివాసం, అధి వాస హోమములు, జలాధి వాసం, ప్రాయశ్చిత్త హోమములు, దాన్యా ధివాసం, నీరాజనం, మంత్ర పుష్ప ములు, పంచశయ్యాధివాసం, కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఏడవ తేదీన ఉదయం సుప్రభాత సేవ ,పురుషసూక్త, శ్రీసూక్త హోమములు,శాంతి హోమం,ప్రాయ శ్చిత్తహోమములు ,కర్ణకళాన్యాసం, గర్తన్యాస, రత్నన్యాస, దాతున్యాస, భీజన్యాస, యంత్ర ప్రతిష్ట ద్వజ విగ్ర హశిఖర ప్రతిష్టా మహోత్సవములు కార్యక్రమము అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం శాంతి హోమములు, పూర్ణాహుతి, హోమములు, కళా న్యాసం, దృష్టి దర్శనం, దర్పణ దర్శనం, కుంభదర్శనం, కూష్మాండ బలిదానం , మూలవిరాట్ లకు పూజలు ,హారతి ,మంత్రపుష్పం, ఆశీర్వచనం, మంగళహారతి ,కార్య క్రమం జరుగు తుందన్నారు. ఈమే రకు స్వయంభూ శ్రీపద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నూతన ఆలయం, విగ్రహ పున: ప్రతిష్ట మరి యు కుంభాభిషేక వార్షిక కళ్యాణ మహోత్సవములు, శ్రీపుష్పగిరి పీఠాధిపతులు జగద్గురువులు శ్రీమధభినవోద్దండ విద్యాశంకర భారతీస్వామి వారి ఆశీస్సులతో కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందన్నారు. ప్రతిష్టా కార్యక్రమం పాంచరాత్రి ఆగమ విధానముగా బ్రహ్మశ్రీ కొడవగంటి వెంకటనర సింహాచార్యులు బ్రహ్మత్వమున, మరియు వేద హవనములతో, చతుర్వేద పారాయణములతో తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితుల సహకారంతో వైదిక మంత్ర అనుష్టానములతో బ్రహ్మశ్రీ జంధ్యాల జగన్నాధ శాస్త్రి పర్య వేక్షణలో కార్యక్రమాలు జరుగుతా యని దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించారు.అదేవిధంగా శ్రీవెంకటే శ్వర స్వామి నూతన ఆలయ మరి యు విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్ర మాలు దేవాదాయ శాఖ ఆధ్వర్యం లో తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సమన్వయంతో నిర్వ హిస్తున్నామని తెలిపారు. ఈమేరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీక రించాలని దేవస్థానం కార్య నిర్వా హన అధికారి వి వి సూర్యనారాయ ణ కోరారు.

# బాలగణపతి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం

**-నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**









పార్వతీపురం, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :



పార్వతీపురం పట్టణం వివేకానంద కాలనీ తారక రామారామ వీధిలో, పెద్దలు ఆహ్వానం మేరకు తారకరామ కాలనీ లో బాలగణపతి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, హాజరైన ఎమ్మెల్యే విజయ చంద్రకు ఘనంగా సాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికిన వార్డ్ పెద్దలు, మహిళలు, తదితరులు ఈ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం అందజేశాసిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

# గర్భిణీ సురక్షిత ప్రసవం కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యత వహించాలి

**-పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**

పార్వతీపురం, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :



గర్భిణీ ఆరోగ్యం, సురక్షిత ప్రసవం మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి మహిళ గర్భిణిగా ఉన్నప్పటి నుండే వారి ఆరోగ్యాన్ని పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. రక్తహీనత పట్ల దృష్టి సారించాలని అయినా అన్నారు. రక్తహీనత నుండి ముక్తి పొందడానికి అంగన్వాడీలదే 90 శాతం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఆహారాన్ని సక్రమంగా అందించడం, వారిని పర్యవేక్షించడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గర్భిణీ మహిళ సురక్షిత ప్రసవం కావాలని, ఆరోగ్యవంతమైన బిడ్డను ప్రసవించాలని ఇందుకు మొదటి నుంచి స్పష్టమైన అవగాహన కల్పించడం, పౌష్టికాహార విలువలు తెలియజేయడం ఆవశ్యమని ఆయన ఆదేశించారు. గర్భిణీ మహిళలు, బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా, అంగన్వాడీ కార్యక్రమాలు చక్కగా సాగాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న చిన్నారులు మంచి సృజనాత్మకత పొందుటకు బాటలు వేయాలని అన్నారు. ఆటలు, పాటలు ద్వారా విద్యను నేర్పాలని, విద్య పట్ల ఆసక్తిని కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. అంగన్వాడీ అంటే ఆహార పదార్థాలు పెట్టే ప్రదేశం గానే మిగల రాదని, ఆహ్లాదకరమైనటువంటి సంపూర్ణ వికాస కేంద్రాలుగా గౌరవం సాధించాలని అన్నారు. చిన్నారుల ఆరోగ్యం మెరుగుపడాలని ఆరోగ్యవంతమైన సమాజానికి పునాదులు పడాలని ఆయన స్పష్టం చేశారు. ఫోర్టీ ఫైడ్ రైస్ తో వివిధ పౌష్టిక ఆహార పదార్థాలు తయారు చేయవచ్చని, గ్రామాల్లో సంబంధిత ప్రదర్శనలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రతి అంగన్వాడి "సుపోషిత్" బహుమతులు అందుకోవాలని ఆకాంక్షించారు. "కిషోరీ వికాసం" కార్యాచరణ ప్రణాళిక పక్కాగా తయారు చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమం కింద ఏ ఒక్కరూ డ్రాప్ అవుట్ గా బడి బయట ఉండరాదని, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించడం లేదా తమకు అవసరమగు రంగాల్లో శిక్షణ పొందడం, ఉద్యోగాలను పొందడం జరగాలని ఆయన స్పష్టం చేశారు.అంగన్వాడీ కేంద్రాలలో జరుగుతున్న మౌలిక వసతులు కల్పన త్వరగా పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు వీటి పర్యవేక్షణ చేపట్టి త్వరగా పనులు పూర్తి కావడానికి సమన్వయం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, డిసిపిఓ ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా రాములోరి పందిరిరాట

## -కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగ మాధవి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**

పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవానికి పందిరిరాట కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి పాల్గొన్నారు. ఈనెల 8న రామతీర్థంలో శ్రీరామస్వామి వారి ఆలయంలో నిర్వహించే తిరుక్కల్యాణానికి సంబంధించిన అర్చకులు సాయిరామాచార్యులు, కిరణ్, నరసింహాచార్యులు తదితరులు పందిరిరాట మంగళవారం వేశారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం 8.30 గంటలకు మేళతాళాలు, వేదమంత్రాలతో రాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి సన్నిధిలో అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించారు. అలాగే ఈ నెల 6న జరిపించే క్షేత్రపాలకులు ఉమాసదాశివస్వామి వారి కల్యాణానికి సంబంధించి శివాలయంలో అర్చకులు మల్లికార్జున శర్మ పందిరిరాట వేశారు. అనంతరం ఎమ్మెల్యే మాధవి రామస్వామిని, ఉమాసదాశివస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నెల్లిమర్ల నగర పంచాయతీ చైర్ పర్సన్ బంగారు సరోజిని, జనసేన పార్టీ నాయకులు లోకం ప్రసాద్, చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, యడ్ల గోవిందరావు, అంబల్ల అప్పలనాయుడు, రవ్వా నాని, మజ్జి రాంబాబు, గదల అచ్చినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు మొదట ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలి

## -ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**

ఉపాధ్యాయులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి ఎమ్మెల్సీగా గెలిపిస్తే విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థి కె విజయగౌరి హామీ ఇచ్చారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్, మండల కమిటీ అధ్యక్షుడు మద్దిల సత్యనారాయణ తదితరులతో కలిసి నెల్లిమర్ల పట్టణంలో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఈనెల 27న నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ప్రజా వ్యతిరేక సంస్కరణలు, విధానాలను ఎదురించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించిన పీడీఎఫ్ తరపున పోటీ చేస్తున్న తనకు అన్ని సంఘాల ఉపాధ్యాయులు మద్దతు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ కమిటీ వేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయులపై బోధనేతర పనులు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై ఆన్లైన్ యాప్ ల భారంతో విద్యాబోధనకి తీవ్రమైన ఆటంకం ఏర్పడుతుందన్నారు. వారిని బోధనకే పరిమితం చేయాలని కోరారు. అలాగే అందరికీ కామన్ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని చెప్పారు. సిపిఎస్, 117 జీఓ రద్దు తదితర సమస్యలను తమ మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు విజయగౌరి పేర్కొన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఈనెల 9 నుంచి పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి లెంక సన్యాసి నాయుడు, సహాధ్యక్షులు వంగపండు సురేష్ బాబు పాల్గొన్నారు.

# ప్రతి పంచాయతీలో 25 ఫారం పాండ్స్ ఏర్పాటు చేయాలి





**నెల్లిమర్ల, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**

ప్రతిపంచాయతీలో జూన్ నాటికి 25 ఫారం పాండ్స్ ఏర్పాటు చేయాలని డ్వామా పీడీ శారదాదేవి కోరారు.నెల్లిమర్ల మండలం జగ్గరాజుపేటలో ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మాణం చేపట్టిన గోకులం షెడ్, ఎటి అగ్రహారంలో ఫారం పాండ్ మంగళవారం పరిశీలించారు. క్షేత్రసహాయకులు విధిగా గ్రామాల్లో ఫారం పాండ్స్, ఫిష్ పాండ్ లు, గోకుళం షెడ్లు ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధిహామీ పనులు పారదర్శకంగా చేయాలని సూచించారు. పనులు నాణ్యతగా చేపట్టాలని వెల్లడించారు. కార్యక్రమంలో ఎపిఓ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు



**మునగపాక ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక గ్రామపంచాయతీలో గల 104 సేవలు ఉపయోగించుకోవాలని అలాగే క్యాన్సర్ పై మంగళవారం అవగాహన కల్పించుటకు క్యాన్సరు పై అవగాహనకు లేడీస్ కి ఒక క్యాన్సర్ ఎలాగో అవగాహన కల్పించుటకు ఈరోజు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది . అలాగే ప్రతి నెల రెండో మంగళవారం నాడు 104 సేవలు ఉపయోగించుకోవాలని క్యాన్సిర్ యొక్క అవగాహన మునగపాక గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్ళిన వారు పరీక్ష చేసి అవగాహన కల్పిస్తారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దిమ్మల అప్పారావు మాట్లాడుతూ యు 104 ద్వారా ప్రతి ఒక్కరికి కూడా టాబ్లెట్ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర విమల, హెచ్ వి లక్ష్మీ, ఎం ఎల్ హెచ్ పి సంతోష్,ఏఎన్ఎం దేవకి, ఆశ వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# క్షేత్ర స్థాయిలో జనసేనని బలోపేతం చేయాలి

## -జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి , ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్



**విజయనగరం బ్యూరో , ఫిబ్రవరి 4 ( మేజర్ న్యూస్) :**

క్షేత్ర స్థాయిలోజమసేన పార్టీని బలోపేతం చేయాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి , ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు. విజయనగరం నియోజకవర్గంలో గుంకలాం గ్రామం,విజయనగరం 26 డివిజన్ నుండి పలువురు జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో మంగళవారం వైకాపా నుండి జనసేన పార్టీలో చేరారు. వీరికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి , ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ విశాఖపట్నంలో తన కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన రాజకీయ ప్రస్థానం.. పదవుల కోసం కాదు ప్రజాసేవ కోసం అన్నారు.జన సైనికులకు భద్రత, భరోసా జనసేన లక్ష్యమన్నారు.జనసేనాని పవన్ కళ్యాణ్ నిజాయతీ, శ్రమ, చిత్తశుద్ధి అనేవి రాష్ట్ర ప్రజలకు పాలనాపరంగా ఎంతమేర ఉపయోగపడతున్నాయి అనేది ప్రతి జనసైనికుడు, వీర మహిళా ప్రజలకు తెలియజెప్పాలన్నారు. నిస్వార్థంగా రాజకీయాల్లోకి వచ్చిన జనసేనాని రాష్ట్రానికి ఎంత మేర ఉపయోగపడతున్నారు అనేది అర్థం అయ్యేలా ప్రజలకు వివరించాలన్నారు. కల్మషం లేకుండా పార్టీ కోసం పనిచేస్తూ, పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వాన్ని స్ఫూర్తిగా తీసుకున్న జనసైనికులంతా బలంగా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.విజయనగరం జిల్లా జనసేన నేత గురాన అయ్యలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో కార్యకర్తల నుండి రాష్ట్రస్థాయి నాయకుల వరకూ అందరితో మమేకమై పార్టీ ని బలోపేతం చేయడానికి సమిష్టిగా పని చేస్తామన్నారు. పార్టీకి, ప్రజా ప్రయోజనాలకు సంభందించిన ఏ అంశాలైనా చర్చించడానికి జన సైనికులకు, వీర మహిళలకు, జనసేన నాయకులకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ప్రజా ప్రయోజనాల పట్ల నిబద్ధత, నిజాయితీ, ప్రజాస్వామ్యంపై గౌరవం ఉన్నటువంటి పవన్ కళ్యాణ్ లాంటి నాయకులు ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో చాలా అరుదన్నారు.ఆయన నాయకత్వంలో పనిచేయడం అదృష్టమన్నారు.ఈ కార్యక్రమంలో భోగి సాయి కుమార్ నేతృత్వంలో గుంకలాం గ్రామానికి చెందిన లంక అప్పలనాయుడు,గంద్రేటి సురేష్, ఆల్తి శ్రీను,ఇల్లాపు రామకృష్ణ,కె రామకృష్ణ,లంక రమణ,సిడగం నారం నాయుడు,గంర్రెడ్డి రాంబాబు,ఎ. శ్రీను,గొర్లి రాము, డి మోహన్,రౌతు హరి,కోరాడ మణి,కె.కోటి,భోగి రమణ,జి .అప్పలరాజు, సాయి,లెంక శ్రీనులు పార్టీలో చేరారు.అలాగే విజయనగరం పట్టణంలో 26వ డివిజన్ కి చెందిన కోలా సతీష్ ,కోలా రాజేష్ జనసేన పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి పలువురు జనసేన నేతలు పాల్గొన్నారు

# వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా నగరం లో పలు అభివృద్ధి కార్యక్రమాలు

## -జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 4( మేజర్ న్యూస్ ):**

విజయనగరం కార్పొరేషన్ పరిధిలో పలు రహదారులు పార్కు ల అభివృద్ధిని విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ అయిన వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా చేపట్టడానికి ప్రతిపాదనలు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెద్కర్ తెలిపారు. మంగళవారం ఆయన ఛాంబర్ లో వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ , జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తో చర్చించారు. స్థానిక ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ నుండి ధర్మపురి, ఐనాడా వరకు , జె.ఎన్.టి.యు మెడికల్ కాలేజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే రింగ్ రోడ్డు వద్ద పి.ఎస్ ఆర్ పార్కు, అయ్యన్నపేట వద్ద పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆనందగజపతి ఆడిటోరియం ఆధునీకరణ, ఆడిటోరియం వద్ద డిజిటల్ లైబ్రరీ, స్టడీ సెంటర్, కమర్షియల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, కె.ఆర్.ఆర్.సి డిప్యూటీ కలెక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగ' కన్నుల పండుగగా

- ఆధ్యాంతం ఆద్యాత్మికం - సూర్యనారాయణ స్వామి నామస్మరణతో మార్మోగిన అరసవల్లి
- కొందరికే దర్శనం - వెనుదిరిగిన అరసవల్లి స్థానిక ప్రజలు
- పనికిరాని పాస్ లు ఇచ్చారంటూ ఆవేదన - జిల్లా అధికారులకు ప్రశాంతంగా దర్శనం
- పత్రికా ప్రతినిధులకు మొండి చెయ్యి - అక్రెడషన్ ఉన్న వారికే ప్రవేశం
- మిగతా పత్రిక ప్రతినిధులు, పత్రికా రంగానికి చెందినవారు కాదట - శ్రీకాకుళం, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావటం హర్షణీయమన్న భక్తులు - రాజకీయనాయకుల పర్యవేక్షణ భేష్
- పలించిన జిల్లా అధికారుల ముందుచూపు



**శ్రీకాకుళం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :**

వెలుగుల ఆదిత్యనికి నీరాజనం పట్టిన భక్తులు, ఈ రోజు అర్ధ రాత్రి నుండే స్వామి వారి దర్శనం కోసం క్యూ లైన్ లో వేచి, దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగా కుండా అధికారులు చేపట్టిన పర్యవేక్షణాలు స్పష్టంగా కనిపించింధి. ముఖ్యంగా కేంద్ర మాంత్రి , రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్యెల్యే , జిల్లా అధికారి, ఉప అధికారి, ఎస్పీ, డిఎస్పీ ఇలా అందరూ గత నెల రోజుల నుండి కష్టపడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తులు తీసుకొని ఆడంబరంగా నిర్వహించారు. అయితే అరసవల్లి, శ్రీకాకుళం స్థానికేతరులకు దర్శనభాగ్యం మాత్రం అంతంత మాత్రమేనని చెప్పాలి. అధికారులు ఆల్ ప్లేసెస్ అంటూ కొంతమందికి కొన్ని పాస్ లు ఇవ్వగా, వారికిప్రవేశం మాత్రం ఇవ్వలేదు కదా, ఈ పాస్లు పోలీస్ లు చెల్లవని చెప్పటంతో నిరాశగా వెనుదిరగటం కొంత వరకు ఇబ్బందికలిగించింది. అలాగే కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకువచ్చి ఆహారం, పులిహోర, వాటర్, మజ్జిక, ఉచిత అంబులెన్సు సర్వీస్, చక్రాలకుర్చీలు, వైద్యశిబిరాలు, రక్తదాన శిబిరాలను నిర్వహించటంలో భాగమై తమవంతు సహాయసహకారాలు అందించారు. వారికి కూడా దర్శనభాగ్యం లేదనే చెప్పాలి. ఏది ఏమైనప్పటికీ అరసవల్లి సూర్యనారాయణ మూర్తి స్వామి వారి రథసప్తమి పండుగను, రాష్ట్ర పండుగగా గుర్తించిన ప్రభుత్వానికి జేజేలు. అందుకు తగ్గట్టే ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు , పాటలు, నృత్యాలు, బుర్రకథలు, కచేరీలు, హెలికాప్టర్ విహంగం , జబర్దస్త్, మంగ్లీ, ఇతర నాటకాలతో అందరినీ పులకింపు చేసిన అధికారులకు నిజంగా ధన్యవాదాలుచెప్పాలి. ఇందులోభాగంగా శ్రీకాకుళం నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దారు. కొంతమంది పత్రికా ప్రతినిధులు మాత్రం నిరాశ చెందారు. అక్రెడేషన్ ఉన్నవారికే పాస్ లు జారీ చెయ్యటం , మిగతావారు పత్రికా ప్రతినిధులు కారని సూటిగా చెప్పకనే చెప్పేసారు. చివరిగా రథసప్తమి వేడుకలు, రాష్ట్ర పండగకు తగ్గట్టే జరిగాయి.

# ఉపాధి నిధులతో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం

## -ఎంపీడీవో జి పైడితల్లి, ఉపాధి హామీ పథకం ఏపీవో గౌరీనాథ్ లు వెల్లడి...
## -పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల చుట్టూ కాంపౌండ్ వాల్స్ నిర్మాణం...
## -ఈనెల 26వ తేదీలోగా కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు పూర్తి చేయాలి



**గరుగుబిల్లి,ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలతో పాటు, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగు తుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో మంగళవారం మండల ఉపా ధి హామీ పథకం ఏపీఓ మండల గౌరీ నాద్ తో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. దాదాపు కోటి 64 లక్షల రూపాయలు వ్యయముతో 13 కాం పౌండ్ వాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు లక్షల 60 వేల రూపాయలుతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా రావివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు 30 లక్షల రూపాయలు ,తోటపల్లి పంచాయతీ పరిధిలోని నంది వానివలస గ్రామంలోని అంగన్వాడి కేంద్రం కు 9,60,000, బురద వెంకటా పురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం కు తొమ్మిది లక్షల 30 వేల రూపా యలు ,చిలకాము పంచాయతీ పరిధిలోని కారివలస మండల పరి షత్ ప్రాథమికోన్నత పాఠశాలకు 10 లక్షల 50 వేలు, దత్తివలస గ్రామం లోని పాఠశాలకు ఆరు లక్షల అరవై వేల రూపాయలు, మండల కేంద్రం లోని బీసీ బాలురు వసతి గృహము చుట్టూ ఆరు లక్షల ముప్పై వేల రూపాయలుతో కాంపౌండ్ వాల్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంద న్నారు. గిజబ గ్రామంలోని అంగ న్వాడీ కేంద్రంకు 9 లక్షల 30 వేల రూపాయలు, మరుపెంట పంచాయ తీ పరిధిలోని టీ ఆర్ ఎన్ వలస గ్రామములోని అంగన్వాడి కేంద్రంకు 7 లక్షల 20వేల రూపాయలు, పెద గుడబ గ్రామంలోని పాఠశాలకు 11 లక్షల 40 వేల రూపాయలు, ఇదే గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంకు ఎనిమిది లక్షల 70 వేల రూపాయ లు, రావివలస గ్రామంలోని పాఠ శాలకు 24 లక్షల రూపాయలు, ఇదే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు 12 లక్షల రూపాయలుతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టనున్నామని ఎంపీ డీవో పైడితల్లి ఉపాధి హామీ పథకం ఏపీవో గౌరీనాద్ లు వెల్లడించారు. కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులను ఈనెల 26వ తేదీలోగా పూర్తి చేయా ల్సి ఉందని పేర్కొన్నారు.

# శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయం నిర్మాణమునకు విరాళములు

**మునగపాక ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్**



మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో శ్రీ గౌరీ యూత్, గ్రామస్తుల సహకారంతో మధ్య వీధి, శతకం పట్టు వద్ద శ్రీ గౌరీ పరమేశ్వరుల ఆలయం నిర్మాణమునకు మల్ల వరాహ నరసింగరావు మనీ దంపతులు=33,000/, పథకం శెట్టి రామ జోగినాయుడు, నాగలక్ష్మి దంపతులు=25,000/, మల్ల సింహాచలం, మహాలక్ష్మి ల కుమారుడు మల్ల అప్పలనాయుడు =25000, మంగళవారం విరాళములు అందజేశారు, ఈ కార్యక్రమంలో గౌరీ యూత్ సభ్యులు సూరిశెట్టి సోమశేఖర్, మల్ల జోగి నాయుడు,ఎల్లపు గణేష్, సూరిశెట్టి ప్రసాద్,మల్ల ప్రసాద్,కాండ్రేగుల వెంకటేష్,మద్దాల గంగాధర్, మల్లరూపేష్ కుమార్, పెతకం శెట్టి దేవి ప్రసాద్, కొయిలాడ వెంకట నరేష్,ఎల్లపు నూకేష్,బుద్ధ ధర్మ, పొలిమేర వెంకట అప్పారావు, మల్ల నూకేష్, సూరిశెట్టి సోమశేఖర్, కాండ్రేగుల జగపతి, కొయిలాడ సత్య సింహాచలం, కోయిల అశోక్, తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీలను ఏడవ నెల దాటిన వెంటనే వైటీసీలో చేర్పించాలి.

**-జిల్లా డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ పద్మావతి.**





గుమ్మలక్ష్మీ పురం. ఫిబ్రవరి 4, (మేజర్ న్యూస్).

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న ఏడవ నెల దాటిన గర్భిణీ స్త్రీలను అందుబాటులో ఉన్న వై టి సి లో చేర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారిని కెవిఎస్ పద్మావతి అన్నారు. మంగళవారం గుమ్మ లక్ష్మీపురం మండలం తాడికొండ పీహెచ్సీలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశాలు తదితర సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. బాలింతలు, గర్భిణీ స్త్రీల విషయంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తగు మాత్రమే జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏడవ నెల దాటిన వెంటనే గిరిజన గర్భిణీ స్త్రీల వస్తే గృహాల్లో వారిని చేర్పించి సుఖ ప్రసవాలను చేసేలా కృషి చేయాలని కోరారు. అనంతరం ఆశ కార్యకర్తల ఓపీ రికార్డులను, ఆర్ సి హెచ్ రికార్డులు, అలాగే ఏజెన్సీ పిఎన్ సి రికార్డులను, రికార్డులను ఫీవర్ రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలకు తగు సూచనలు చేశారు.అనంతరం ఏఎన్ఎం, ఎమ్మెల్ హెచ్ పి ల రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. నెలలో గర్భిణీలు ఎన్ని రికార్డులు చేయాలో, ఆర్ సి హెచ్ రికార్డులు ను మరియు బాలింతలు, గర్భిణీలకు తీసుకోవలసిన జాగ్రత్త లు అందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ పిహెచ్సి వైద్యులు యమ్. బుద్దేశ్వరరావు, డాక్టర్. అబిలాష్, సిహెచ్ఓ పద్మ, హెల్త్ సూపర్వైజర్ ఐ.శ్రీను, ఆర్.ఎర్రయ్యమ్మ, సింహాచలం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ద్రవ జీవ అమృతంతో అధిక పంట దిగుబడి

బాడంగి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:



రైతులంతా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా జీవమృతం ను పంట పొలంలో వినియోగించడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన అధిక పంట దిగుబడిని సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్1వై ఈశ్వరరావు అన్నారు మంగళవారం ఆయన ఆధ్వర్యంలో ముగడ క్లస్టర్ మల్లంపేట గ్రామంలో ఆ గ్రామసర్పంచ్ వంగపండు పద్మావతి యొక్క కిచెన్ గార్డెన్ కి ద్రవ జీవామృతము తయారు చేయడం జరిగింది ద్రవ జీవామృతము తయారు చేసే విధానం 100 లీటర్ల నీటి లో రెండు కేజీలు బెల్లం, రెండు కేజీల పప్పు, పిండి 10 కేజీలు, పేడ మొత్తం కలిపి గా తయారయ్యే జీవామృతం మొక్కలు ఎదుగుదలకు మొక్కలు దిగుబడి కు ఉపయోగపడుతుంది ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు సర్పంచ్ వి పద్మావతి ఐ సి ఆర్ పి ఎస్ ఇందిరా గ్రామంలో రైతుల పాల్గొన్నారు

## రహదారి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలి: ఐ టి డి ఏ పి ఓ



పార్వతీపురం రూరల్ ఫిబ్రవరి 4 ( మేజర్ న్యూస్):

గ్రామస్థాయిలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని , నాసిరకపు పనులు చేస్తే చర్యలు తప్పవని ఐ టి డి ఎ పిఓ ఆశుతోష్ శ్రీ వాస్తవ ఆదేశించారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పరిశీలనలో భాగంగా ఆయన నర్సిపురం పంచాయతీ కారడవలస గ్రామంలోని సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలను చూశారు. పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

## క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ.

దంబ్రిగుడ, ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:-

మండలకేంద్రంలోని దుంబ్రిగుడ పిహెచ్ సి వైద్యాధికారి పి రాంబాబు





ఆధ్వర్యాన మంగళవారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పిహెచ్ సి నుంచి మూడు రోడ్ల జంక్షన్ మీదుగా బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ వరకు ర్యాలీ సాగింది.అనంతరం వైద్యాధికారి రాంబాబు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి నివారణకు అవగాహన కల్పించుకుని ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు.ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఓ శౌరి, పీహెచ్ఎన్ రత్నం, హెచ్ ఎస్ రామారావు, హెల్త్ అసిస్టెంట్లు, సంజీవ్ కుమార్, రవీంద్ర, స్వామి, ప్రభాకర్, వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒంపోలు గ్రామంలో రథసప్తమి వేడుకలు



మునగపాక ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్

మండలంలో ఒంపోలు గ్రామంలో సాయి భజన బృందం ఆధ్వర్యంలో రథసప్తమి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసినటువంటి సూర్యనారాయణ మూర్తి విగ్రహం పెట్టడం జరిగింది రథసప్తమి సందర్భంగా ఈరోజు అన్న సంతర్పణ సందర్భంగా కార్యక్రమం పెట్టడం జరిగింది గ్రామంలో ఎంతో ఉత్సాహంగా దేవాలయాలు పూజలు కార్యక్రమాలు ముందుకు తీసుకెళుతున్నటువంటి సాయి భజన బృందాన్ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ఉలింగల సంతోష్ ఆధ్వర్యంలో ఈ సన్మానానికి ముఖ్య అతిథులుగా గ్రామ వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి ఉల్లింగల సత్తిబాబు, స్కూల్ చైర్మన్ ఉల్లింగల ఆది పైడిరాజు, రైతు నాగ అప్పారావు, చిన్ని రవి, స్వామి బొద్దపు రవి పులివెందుల గోవింద అప్పారావు గ్రామస్తులందరూ పాల్గొని ఎంతో ఆనందంగా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మొదటి దశలోనే గుర్తిస్తే కేన్సర్ ప్రాణాంతకం కాదు డాక్టర్ చిట్టి రమణారావు



రామభద్రపురం,ఫిబ్రవరి4(మేజర్ న్యూస్

అనుమానాస్పదంగా ఉన్న రోగులకు తగు పరీక్షలు నిర్వహించి కేన్సర్ ను మొదటి దశలోనే గుర్తిస్తే ప్రాణాంతకం కాదని,తగిన చికిత్సతో నివారించవచ్చని విజయనగరం వేంకటరామా హాస్పిటల్ యమ్డీ,వైష్ణవ్ ట్రస్ట్ అధినేత డాక్టర్ చిట్టి రమణారావు అన్నారు.ప్రపంచ కేన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిధిలోని కొండకెంగువ గ్రామంలో ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గెద్ద చిరంజీవి, స్థానిక ఆర్ యమ్ పి సిరిపురం వాసు ఆధ్వర్యంలో జరిగిన మెగా ఉచిత వైద్య శిబిరం, స్వచ్ఛంద రక్తదాన శిబిరాలను ప్రారంభిస్తూ మాట్లాడారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శారీరకంగా శుభ్రత పాటించడంతో పాటు ఆహారపు అలవాట్లను మార్చుకోవాలని అపుడే కేన్సర్ నివారణ జరుగుతుందని అన్నారు.గతంలో కేన్సర్ వ్యాధి అంటే ఇక మరణమే శరణ్యం అనుకునేవారని,మొదటి దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే నివారించవచ్చని తెలిపారు.ముఖ్యంగా ఫాస్ట్ ఫుడ్స్, మద్యపానం,ధూమపానం,ఖైనీ గుట్కాల వలన కేన్సర్ వస్తుందని, గిరిజన ప్రాంతాల్లో వారి అలవాట్లు వలన మహిళలల్లో గర్భాశయ కేన్సర్ వస్తుందని అన్నారు.స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించడం వలన కొంత నివారించవచ్చని తెలిపారు.పేదలకు వైద్యం అందించడంలో తాము ముందుంటామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ,ఈఎన్టీ డాక్టర్ మాధురీ,జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ,కంటి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.సుమారు 250 మందికి బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించారు.విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్, బొబ్బిలి బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు.స్థానిక యువత సుమారు 71మంది రక్తదానం చేసారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ ఏపి అధ్యక్షుడు మమ్ముల తిరుపతిరావు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి కంచుపల్లి కోటేశ్వరరావు,మాజీ సర్పంచ్ సిరిపురం శ్రీనివాసరావు, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు సిరిపురం లక్ష్మణరావు,బెల్లాన శివ, మమ్ముల శౌర్య,ఆర్ యమ్పీ జిల్లా నాయకులు అల్లాడ త్రినాధరావు,కోట్ల పైడిరాజు,కర్రి సత్యనారాయణ బొబ్బిలి శంకరరావు,భవాని, స్థానిక యువత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్ కలిసిన ధర్మ శ్రీ, అమర్నాథ్, ప్రసాద్



మునగపాక ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం మర్యాదకపూర్వకంగా అనకాపల్లి పార్లమెంట్ వైసిపి పరిశీలకులు , మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ మంత్రి, చోడవరం వైసీపీ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్, రాష్ట్ర వైసీపీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ కలిశారు, కూటమి ప్రభుత్వంపై వస్తున్న ప్రజలలో వ్యతిరేక విధానాలు, మరియు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెయ్యక, చాలా అవస్థలు పడుతున్నారని, అమ్మ ఒడి, రైతు భరోసా, మొదలగునవి, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం అయిందని, ఈ వ్యతిరేక విధానాలతో ప్రజలు అసంతృప్తితో ఉన్నారని, తమరు రాష్ట్రంలో ఉన్న జిల్లాలలో పర్యటించాలని, మన వైసీపీ పార్టీకి ఉన్న ప్రజాదరణ ఎక్కడా చెక్కుచెదరలేదని , పలు మొదలగునైన అంశాలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో చర్చించారు

## ఘనంగా దుర్గాలమ్మ అన్న సమరాధన



మునగపాక ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్

మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో వెలిసియున్న శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి సన్నిధిలో మంగళవారం దొడ్డి వారికుటుంబకులు రథసప్తమి సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి జయమ్మ, దొడ్డి ప్రసాదు, దొడ్డి గంగ సూరి, దొడ్డి గంగడు, దొడ్డి మహేష్, దొడ్డివారి సేవా సంఘ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సి సి ఈ పై అవగాహన కార్యక్రమం



బాడంగి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:

స్థానిక కేజీబీవీ పాఠశాల మరియు కళాశాలలో సోమవారం సాయంత్రం ప్రిన్సిపాల్ గొట్టాపు హరిత ఆధ్వర్యంలో సి సి ఈ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు పాఠశాల ఉపాధ్యాయులు అందరికీ ఏ పి సి డాక్టర్ ఎ. రామారావు క్యాంపెయిన్ ఫర్ కమ్యూనికేషన్ ఇన్ ఇంగ్లీష్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీషులో విద్యార్థులకు పాఠాలు బోధన మరియు వ్రాయడంతో పాటు ఇంగ్లీష్ టు ఇంగ్లీష్ లో మాట్లాడటం కూడా చాలా ముఖ్యం అని ఆయన అన్నారు విద్యార్థులకు సులువుగా ఇంగ్లీష్ టు ఇంగ్లీష్ మాట్లాడడం నేర్పించడం గురించి ఆయన టీచర్స్ అందరికి శిక్షణను ఇచ్చారు ఇంగ్లీషులో విద్యార్థులు చదవడం వ్రాయడమే కాకుండా ఇంగ్లీష్ టు ఇంగ్లీష్ మాట్లాడే స్కిల్స్ విద్యార్థులకు నేర్పడం ముఖ్యమని ఆయన టీచర్స్కు అవగాహన కల్పిస్తూ స్క్రీన్ పై కూడా చూపించారు అంతే కాకుండా దూరదర్శిని కమ్యూనికేషన్స్ ప్రోగ్రాం ద్వారా కూడా టీచర్స్ కు విద్యార్థులందరికీ ఇంగ్లీష్ టు ఇంగ్లీష్ నేర్పించడం గురించి తెలియపరిచారు అత్యధిక మార్కులతో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులందరినీ తీర్చిదిద్దాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు జి సి డి ఓ సి మాలతి మరియు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు

## కనీసం వేతనం గిట్టు బాటు అయ్యేలా చర్యలు చేపట్టాలి

**-అధిక సంఖ్యలో వేతన దారులు పనుల్లో పాల్గొనాలి -కొత్తపల్లిలో ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి -సాంకేతిక సహాయకులు ముందస్తు కొలతలు ఇచ్చి పనులు చేయించాలి...-క్షేత్ర సహాయకులకు దిశ నిర్దేశం చేసిన ఎంపిడిఓ పైడితల్లి -ఉపాధి ఏపీవో గౌరీనాథ్ తో కలిసి పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి**





గరుగుబిల్లి , ఫిబ్రవరి4, మేజర్ న్యూస్:

ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు ప్రభుత్వం నిర్దేశించిన వేతనం గిట్టుబాటు అయ్యేలా సాంకే తిక సహాయకులు ముందస్తు కొలత లు ఇచ్చి వేతన దారులతో పనులు చేయించాల్సి ఉందని మండల పరి షత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామములో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్ తో కలిసి పరిశీలించారు. ఈసందర్భ ముగా ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొన్న వేతనదారులకు సంబంధిం చిన మస్టర్లను ఎంపీడీవో పైడితల్లి పరిశీలించారు. ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక సంఖ్యలో వేతన దా రులు పనుల్లో పాల్గొనేలా చర్యల చేపట్టాల్సి ఉందని క్షేత్ర సహాయ కులు అల్లు అశోక్ కుమార్ కు సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో అధిక సంఖ్యలో వేతన దారులు పనుల్లో పాల్గొనేలా మండల ఉపాధి హామీ పథకం అధి కారులతో పాటు, క్షేత్ర సహాయకులు తగు చర్యలు చేపట్టాల్సి ఉందన్నా రు. మండలం నుండి రోజుకు కనీసం అయిదు వేలు నుంచి ఏడువేలు మంది వరకు వేతన దారులు ఉపా ధి హామీ పథకం పనుల్లో పాల్గొనేలా క్షేత్రసహాయకులు చర్యలు చేపట్టా ల్సి ఉందన్నారు. ఉదయం, సాయం కాలం, రెండు పూటలా ఉపాధిహామీ పథకం పనుల్లో వేతనదారులు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం పనులు జరుగుతున్న ప్రదేశంలో నీడ ఉండేందుకు వీలుగా స్థానికుల సహకారముతో టెంట్లను ఏర్పాటు చేసేందుకు తగుచర్యలు చేపట్టాల ని పేర్కొన్నారు. ఈపరిశీలనలో మం డల ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కు వినతి.



దుంబ్రిగుడ,ఫిబ్రవరి04, మేజర్ న్యూస్:-

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఏకలవ్య పాఠశాలకు భూములు ఇచ్చిన భూదాతలకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం భూదాతల కుటుంబీకులు ఏకలవ్య పాఠశాల నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు అది నిర్వహించి అనంతరం ఇన్చార్జి తాసిల్దార్ ముజీబ్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో భూ దాతల కుటుంబీకులు,కాంగ్రెస్,వైసిపి పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కుసుమహర్నాధుల కళ్యాణ మహోత్సవం

అనకాపల్లి ప్రతినిధి ,ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్ :



స్థానిక కుసుమ హరినాథ్ మందిరంలో మంగళవారం కళ్యాణ మహోత్సవానికి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రాంకీ, ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు, కుసుమ హరినాథ్ కళ్యాణ్ మహోత్సవంలో చదరం నాగేశ్వరరావు, లతా దంపతులు,కొప్పుల శ్రీనివాసరావు, సత్యవతి దంపతులు, కొణతాల కాశీ విశ్వనాథం, సరస్వతి దంపతులు మీదుగా కళ్యాణ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మల్ల జగన్నాథరావు ,శ్రీరామదాసు వరాహసత్యనారాయణ,గగనం వెంకటేశ్వరరావు,బొడ్డేడసన్యాసినాయుడు,కాండ్రేగుల సూరిబాబు,కాండ్రేగుల వెంకట సత్యనారాయణ, కొట్ర హరిబాబు,చదరం రామ సత్యనారాయణ,( బాబురావు)-సౌజన్య,ఆడారి సత్యనారాయణ,రేణుక, కాండ్రేగుల సంతోష్ కుమార్, చదరం రవి అర్జున, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు లేక వాహనాల రాక రామభద్రపురం



**రామభద్రపురం మేజర్ న్యూస్**

రామభద్రపురం మండలంలోని రావివలస గిరిజన గ్రామపంచాయతీలో గిరిజనకు రోడ్డు లేక పోవడంతో రవాణా సదుపాయాలు నోచుకోవడం లేద ప్రధానంగా వాహనాలు గ్రామానికి చేరుకోవడానికి అవస్థలు తప్పడం లేదు దశాబ్దల కాలం నుంచి రోడ్డు నిర్మించకపోవడంతో గోతులు రాళ్లు తేలి నమార్గంలోనే గ్రామానికి చేరుకోవాల్సి వస్తుంది రావివలస గిరిజన పంచాయతీలో 13 గిరిజన గ్రామాలు ఉన్నాయి రోడ్ లేకపోవడంతో వీరు పండిస్తున్న ఉత్పత్తులు మైదాన ప్రాంతాలలో మార్కెట్ తరలింపుకు వ్యయ ప్రయాసలకు గురవుతున్నారు 2019లో 484 కోట్లతో బీటీ రోడ్డు చేపట్టిన పనులుఅర్ధరాంతంగా నిలిచిపోయాయి దీనిపై రోడ్డుపై కంకర్రాలు తేనడంతో రోడ్డుపై నడవలేకపోతున్నామని గిరిజనులు వాపోతున్నారు సుమారు ఐదేళ్ల కావస్తున్న ఈ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంలో అధికారులు పై గిరిజన మండిపడుతున్నారు రోడ్డు సౌకర్యం లేక పోవడంతో తమ గ్రామానికిఆర్టీసీ బస్సు సౌకర్యం దూరమవుతుందని వాపోతున్నారు ఎన్నికల ముందు హామీ ఇస్తున్న నాయకులు పూర్తయిన తర్వాత తమ గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదు ఏను బరువు గ్రామానికి చెందిన ఆదారి జయరాం వాపోతున్నారు తమ గిరిజన గ్రామపంచాయతీ చెందిన బోయిన లోద్దమ్మ ఎంపీపీగా జడ్పిటిసిగా పనిచేసిన బీటీ రోడ్డు సౌకర్యం కల్పించలేదని పలువురువాపోతున్నారు ఇప్పటివరకు 2020కోట్లు పని జరిగిందని తారు కల్వర్టు పనులు చేపట్టాలని సంబంధిత కాంట్రాక్టులకు నిధులు చెల్లించకపోవడంతో ఈ పనులు నిలిచిపోయని సంబంధిత అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారి రుక్మందు నాయుడు తెలిపారు

## పి.హెచ్. సి.ని సందర్శించిన జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి

**పరవాడ, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్**

ఆశా దే సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దేవ్ పీ.హెచ్.సి ని సందర్శించారు . పి హెచ్ సి పరిధిలో పనిచేస్తున్న ఆశాలు అందరూ అంకితభావం తో పనిచేయాలని సూచించారు . వ్యాధి నిరోధక టీకాలు అందరికీ సకాలంలో బిడ్డలందరికీ అందజేసి యు విన్ యాప్ లో ఆన్ లైన్ లో నమోదు చేయాలని , మీజిల్స్ వ్యాధి రాకుండా మీజిల్స్ వ్యాక్సిన్ పెండింగ్ లేకుండా ప్రతి బిడ్డకు అందజేయాలని, ఫిబ్రవరి 10 తేదిన జరగబోయే నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం లో ప్రతి పిల్లవాడికి ఆల్బెండజోల్ మాత్రలు మింగించి విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ ప్రతినిధి డి. లోవరాజు మాట్లాడుతూ అక్రమ దత్తత లైంగిక వేధింపులు బాల్యవివాహాలు లింగ నిర్ధారణ పరీక్షలు బాల్య వివాహాలు, బాలల హక్కులు మొదలుగు వాటికి భంగం కలిగించిన చట్టరీత్య చర్యలు తీసుకోబడతాయని అట్టి నేరాలకు పాల్పడిన 100,1098,112, లకు తెలియజేయాలని ఆశలకు అవగాహన కల్పించారు.డాక్టర్. జయశ్రీ కరిష్మా, స్టాటిటికల్ ఆఫీసర్ రామచంద్ర రావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. ఎస్. ఎస్. సాయిరాం, పీ.హెచ్.ఎన్ జానకి రామన్ ఏ.ఎన్.ఎం లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ సక్రమంగానే జరుగుతుంది ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**బాడంగి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**

మండలంలోని 25 పంచాయతీల్లో పింఛన్లు పంపిణీ సక్రమంగానే నిర్వహిస్తున్నారని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు మంగళవారం ఎంపీడీవో రామకృష్ణ తాసిల్దార్ సుధాకర్ తదితరులు ఆధ్వర్యంలోక్షేత్ర స్తాయి లో పింఛన్ పంపిణి లో ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన పింఛన్ దారులు ఫిర్యాదులు వివరాలు పై విచారణ చేశారు బాడంగి మండలం లో 24 పింఛన్ దారులు వివరాలు లో 17 మంది దగ్గర అవినీతి కీ పలుపొడ్డరు 7 పింఛన్ దారులు వద్దు వారి ప్రవర్తన బాగోలేదు అని పిర్యాదు లు రావడం పై వివరాలు పై మండల పరిషత్ అభివృద్ధి అధికారు వారు విచారణ చేయగా 18 మంది పింఛన్ దారులు కాల్స్ రాగ వాళ్ళకు తెలియక కాల్స్ ఆన్సర్ ఇచ్చి ఉన్నాము అని ఎటి వంటి అవినీతి ఆర్థిక కార్యకలాపాలు జరుగలేదు అని మరియు అడగలేదు అని మరియు నలుగురికి ఏ విధమైన కాల్స్ రాలేదు అని మరియు మిగతా ఇద్దరు మా ఫోన్ నెంబర్స్ అవి కాదు అని ఎంపీడీవో సమక్షంలో తెలియపరిచారు ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు బాడంగి సర్పంచ్ కంది రమేష్ పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ విద్యా సహాయకులు పింఛన్ లబ్ధిదారులు పాల్గున్నారు

## కరాటే ఛాంపియన్ షిప్ గోడపత్రిక ఆవిష్కరణ



**గాజువాక,ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్**

మిద్దె లక్ష్మీనారాయణ మెమోరియల్ సౌత్ ఇండియా ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఆగస్టు 10న జరగనున్నాయని టోర్నమెంట్ ఆర్గనైజర్ మిద్దె వీరాంజనేయులు తెలిపారు. మంగళవారం నాడు జరిగిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ రోజుల్లో వ్యక్తిగత భద్రత కోసం కరాటే నేర్చుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. అనంతరం టోర్నమెంట్ ఆర్గనైజర్ వీరాంజనేయులు మాట్లాడుతూ విశాఖ లైన్స్ షోటోఖాన్ కరాటే డో అసోసియేషన్ అఫిలిటెడ్ బై గ్లోబల్ షోటోఖాన్ కరాటే డో ఇండియా వారి ఆధ్వర్యంలో ఈ ఛాంపియన్ షిప్ జరగనున్నాయని తెలిపారు. ఇండియా ఛీఫ్ హన్షి పి వెంకటేశం, ఫౌండర్, డైరెక్టర్ ( జి ఎస్ కే డి ఐ) టోర్నమెంట్ ప్రెసిడెంట్ గా వ్యవహరిస్తారు అన్నారు. టోర్నమెంట్ ఛీఫ్ ఆర్గనైజర్ గా డి ప్రేమ్ కుమార్ ఆంధ్రప్రదేశ్ ఛీఫ్ ( జి ఎస్ కే డి ఐ ), టోర్నమెంట్ ఆర్గనైజర్ మిద్దె వీరాంజనేయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు (జి ఎస్ కే డి ఐ ), న్యూ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ( జి ఎస్ కే డి ఐ )గంటా నూకరాజు, రాష్ట్ర కార్యదర్శి, టోర్నమెంట్ ఆర్గనైజర్ జి సి ఎస్ వర్మ, కరాటే మాస్టర్ లు తదితరులు ఈ టోర్నమెంట్లో పాల్గొనున్నారని తెలిపారు.

## కంప్యూటరీకరణ పూర్తయిన వెంటనే రెగ్యులర్ కార్యకలాపాలను నిర్వహించాలి: డీసీఓ రమేష్



**విజయనగరం టౌన్ , ఫిబ్రవరి4 ( మేజర్ న్యూస్ ) :**

జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో కంప్యూటరీకరణ పూర్తయిన వెంటనే రెగ్యులర్ కార్యకలాపాలను నిర్వహించాలని జిల్లా సహకార అధికారి పి రమేష్ చెప్పారు. పిఎసిఎస్ కంప్యూటరైజేషన్ లో భాగంగా కంప్యూటరీకరణ అమలు పై ఉమ్మడి విజయనగరం జిల్లాలో 95 సొసైటీలకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలను ఆప్కాబ్ సిటిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలో పది సొసైటీలకు చొప్పున శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా డీసీసీబీ సమావేశ మందిరంలో జరిగిన శిక్షణా తరగతులనుద్దేశించిన రమేష్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతాంగానికి మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ సిహెచ్ ఉమామహేశ్వరరావు, జీఎం కెవిఎన్ ఆర్ సత్యనారాయణ డీసీసీబీ డీజీఎం బిఎస్ఎస్ ప్రసాద్, డిపిడిఎం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ పంచాయతన దేవాలయంలో రథసప్తమి.

**అనకాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**



శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో మాఘమాసం మంగళవారం రథసప్తమి సందర్భంగా ఆలయంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ మండపంలో శ్రీ ఉషా పద్మిని సంజ్ఞా ఛాయా సమేత శ్రీసూర్యనారాయణుల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరీ పంచాయతీ దేవస్థానం అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బోద్దేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, గీతా మహిళా మండలి, సత్తెమ్మతల్లి దేవస్థానం కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సూర్య కిరణాలు - ఆరోగ్యానికి మూల కారకాలు. -ప్రిన్సిపాల్ జె వెంకటలక్ష్మి.

**పలాస,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్.**




సూర్య కిరణాలు ఆరోగ్యానికి మూల కారకాలు అని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జె వెంకటలక్ష్మి అన్నారు.పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సూర్య నమస్కారములు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సూర్య నమస్కారములు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.సూర్యునిలో సప్త కిరణములు ఉంటాయని ఒక్కొక్క కిరణం యొక్క ఉపయోగమును వివరిస్తూ మన భారత దేశ వేదములలో ఉన్న కిరణములు యొక్క ప్రాముఖ్యతను ఒక్కొక్కటిగా వివరించారు.సుషుమ్నము అనే కిరణం పక్షపాతం రాకుండా కాపాడుతుందని, హరికేసం అనే కిరణం గుండెలో కొవ్వు కరిగిస్తుందని,విశ్వ కర్మము అనే కిరణము రక్తంలో ఐరన్ పెంచుతుందని మరియు విశ్వవ్యచం అనే కిరణము ఊపిరితిత్తులకు క్షయ,దగ్గు రాకుండా చేస్తుందని,సంపద్వసము అనే కిరణము జనన అవయవమును మెరుగుపరుస్తుందని,అర్వగ్వసం అనే కిరణము నరాల బలహీనతను తగ్గిస్తుందని,స్వరద్వసము అనే కిరణము స్వరపేటికను మెరుగుపరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి మధు సూర్య నమస్కారములు యొక్క ప్రయోజనాలు వివరిస్తూ శరీరము అంతటికి వ్యాయామము గుండెకు రక్తప్రసరణ సక్రమంగా శ్వాసక్రియ పద్ధతిగా జరుగుతుంది అని వినాళగ్రంధులు సమన్వయంతో పాటు,హార్మోన్లు క్రమ బద్ధికరించి రోగనిరోధక శక్తి పెరుగుతుంది అని నాడులు సున్నితంగా సాగదీయ బడి మెదడును ఉత్తేజం చేస్తుంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.వెంకటరమణ ఐక్యూ ఏ సి కోఆర్డినేటర్ సైన్స్ విభాగ అధ్యక్షులు ఎన్ శ్రీనివాస పట్నాయక్ మరియు విద్యార్థులు,వివిధ విభాగాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజుపాలెంలో సూర్యనారాయణమూర్తిని దర్శించిన కరణం ధర్మశ్రీ.

**అనకాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**



మండలంలోని రాజుపాలెం శ్రీ సూర్యనారాయణమూర్తిని వైయస్సార్సీపి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ, తన తనయుడు సూర్య విశ్వనాథ్, సేనాపతి సత్యారావు, కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులు ధర్మశ్రీ కి సాదరంగా స్వాగతం పలికి దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించి స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా రథసప్తమి మహోత్సవం







**అల్లిపురం ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :**

అల్లిపురం వెంకటేశ్వరమెట్ట శ్రీ అలమేలు మంగమ్మ దేవాలయం ప్రాంగణంలో గల ఉపాలయంలో వేంచేసి ఉన్న ఉషా ఛాయదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారికి శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రములతో ఆలయ అర్చకులు కేశవాచార్య స్వామి వారు అభిషేకములు , అర్చనలు , ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించి క్షీర ప్రసాదము నైవేద్యముగా సమర్పించి ధూప దీప మంత్రపుష్పములు స్వామివారికి సమర్పించారు . స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఉచిత రీతిన పేరు గోత్రనామములతో అర్చన చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు . కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మరియు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ స్థానికులు పరిసర ప్రాంత వాసులు వివిధ ప్రాంతాలనుండి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ సూర్యనారాయణ స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు .

## క్యాన్సర్ గురించి భయపడవద్దు, ఆందోళన చెందవద్దు

### -సామాజిక పరివర్తన ద్వారా కాన్సర్ నివారించవచ్చు: జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్




**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్:**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా మంగళవారం భారత ప్రభుత్వ అణుశక్తి శాఖకు చెందిన గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇన్స్టిట్యూట్ ఆగనంపూడి టాటా మెమోరియల్ కేంద్రం, హెూమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ మరియు పరిశోధన కేంద్రంలో మంగళవారం 'పబ్లిక్ ఔట్రీచ్ కార్యక్రమంను' నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెూమి బాబా కాన్సర్ హాస్పిటల్ మరియు పరిశోధన కేంద్రం నిర్వహించే పబ్లిక్ ఔట్రీచ్ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ లో క్యాన్సర్ రోగుల సంరక్షణకు చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తూ, క్యాన్సర్ గురించి భయపడవద్దు, ఆందోళన చెందవద్దు, ఋతు పరిశుభ్రతను కాపాడుకోండి అని తెలిపారు, స్థానికులకు అవగాహన కల్పించండి మరియు నివారణ చర్యలు తీసుకోండి, ముందస్తు గుర్తింపు చికిత్స కోసం ముందుకు రండి అని పిలిపునిచ్చారు సంరక్షణ మరియు నివారణ కోసం చేసే ఆసుపత్రి ప్రయత్నాలను ఉపయోగించు కోండి అని ప్రజలను ఉద్దేశించి ఆమె అన్నారు. హెూమి బాబా కాన్సర్ హాస్పిటల్ మరియు పరిశోధన కేంద్రం విశాఖపట్నం డైరెక్టర్ డాక్టర్ ఉమేష్ పాటన్ శెట్టి మాట్లాడుతు ప్రియమైన నా సైనికులారా మీ అందరి సేవలు (ఎమ్.ఎల్.హెచ్.పి.లు, ఎ.ఎన్.ఎమ్.లు, మెడికల్ అధికారులు ), అద్భుతమైనవి, మీలో ప్రతిఒక్కరు ఒక ఛాంపియన్ ఎందుకంటే ఒకప్పటి కష్టసాధ్యమైన కెన్సర్ మొదటి దశ గుర్తింపు పై, మీ అందరికీ మేము ఇచ్చిన ప్రాథమిక స్థాయి శిక్షణ మొదటి దశలో కాన్సర్ ను గుర్తించడానికి అవకాశం కల్గుతుందని దీని వలన కాన్సర్ నివారణ మరియు చికిత్స సాధ్యమవుతుందని తెలిపారు దీనికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు .ఈ కార్యక్రమంలో పంజాబ్ హెూమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ %ఢ% రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఆశిష్ గులియా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. రవి కుమార్, జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కె చంద్ర శేఖర్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఎ.ఎన్.ఎమ్ లు, మెడికల్ అధికారులు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నర్సీపట్నం ఎల్ ఐసి కార్యాలయం వద్ద ఎఫ్ డి ఐ ను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం .

**నర్సీపట్నం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:**



నర్సీపట్నం ఎల్ఐసి కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో భారతీయ జీవిత బీమా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఐసీఈయూ బేస్ యూనిట్ అధ్యక్షులు కేకేపి పడాల్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థికశాఖా మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలో బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74% నుండి 100% కు పెంచుతున్నట్లు ప్రకటించారని ఈ నిర్ణయం అనవసరమైన నిర్ణయం మాత్రమే కాకుండా, భారతీయ ఆర్థిక వ్యవస్థ అభివఅద్ధికి అవసరమైన మూలధన సమీకరణపై తీవ్ర. ప్రభావం చూపుతుందన్నారు. ఈ చర్య వల్ల ప్రభుత్వ విధానాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని ఈ నిర్ణయాన్ని అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ఖండిస్తోందని మరియు ఈ చర్యకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరిస్తుందనీ తెలిపారు. మంగళవారం ఎల్ ఐసి కార్యాలయం వద్ద ఎఫ్ డి ఐ ను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. 1999 సంవత్సరంలో ఐ ఆర్ డి ఏ బిల్లు ఆమోదం పొందిన తర్వాత బీమా రంగాన్ని ప్రయివేటీకరించారని ఈ చట్టం ద్వారా భారతీయ పెట్టుబడిదారులు విదేశీ భాగస్వాములతో కలిసి బీమావ్యాపారం నిర్వహించేందుకు అనుమతి పొందారన్నారు.విదేశీ పెట్టుబడులను అనుమతించేందుకు ఎందుకు ముందుకు వచ్చింది అనే అంశం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఈ నిర్ణయం భారతీయ కంపెనీలు మరియు భారతదేశ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశముందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ ఎస్ ధనార్జన్, ఏఐఓ బ్రాంచ్ అధ్యక్షులు శ్రీరామ్ మూర్తి, వి చిన్నయ్య , గంటా శ్రీనివాసరావు, రంగా తదితరులు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర సంచార పుస్తకాలయం ప్రారంభం






**పార్వతీపురం, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :**

పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో విశాలాంధ్ర సంచార పుస్తకాలయాన్ని జిల్లా కేంద్రానికి చెందిన సాహితీవేత్తలు, బార్ అసోసియేషన్ నేతలు, ఎన్జీవో యూనియన్ నాయకులు, ఎఐటియుసి నాయకులు, ఎపియుడబ్ల్యూజె నాయకులు, విశాలాంధ్ర విలేకరులు ప్రారంభించారు. మంగళవారం స్థానిక రైతు బజార్ కూడలి సమీపంలో విశాలాంధ్ర సంచార గ్రంథాలయం ప్రారంభోత్సవానికి వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలు సాహిత్య ప్రముఖులు విద్యార్థులు అన్ని వర్గాల వారు విశాలాంధ్ర సంచార పుస్తకాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారంతా కోరారు. విశాలాంధ్ర బుక్ హౌస్ కు తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. పుస్తక పఠనం యువత అలవాటు చేసుకోవాలని పుస్తక పఠనం ద్వారా ప్రపంచాన్ని తెలుసుకోవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా నేటి యువత పుస్తకాలకి దూరమై సోషల్ మీడియాకు దగ్గర అయ్యారని, సోషల్ మీడియా విజ్ఞానం కంటే యువతని అజ్ఞానం వైపు, అశ్లీలం వైపు నడిపిస్తుందన్నారు. యువతరం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, ఈ సంచార పుస్తకాలయం పుస్తక ప్రేమికులకు మరింత చేరువ అయ్యేందుకు మరియు పుస్తక పఠనాసక్తిని పెంపొందించడానికి విశాలాంధ్ర ప్రచురణ సంస్థ విశేష కృషి చేస్తుందన్నారు. ఈ సంచార గ్రంథాలయాన్ని జిల్లా వ్యాప్తంగా నడపడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరికి విశాలాంధ్ర పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ సంచార గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసిన సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. ఈ సంచార గ్రంథాలయాల పుస్తకాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకునేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు డా. మంచిపల్లి శ్రీరాములు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శ్రీన

## బ్రాహ్మణ తర్లా పాఠశాల 'గ్రీన్ స్కూల్స్' కు ఎంపిక.



**పలాస,ఫిబ్రవరి 04,మేజర్ న్యూస్.**

పలాస మండలం బ్రాహ్మణ తర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రీన్ స్కూల్స్ కు ఎంపిక అయ్యింది. సెంటర్ ఫర్ సైన్స్ ఎన్విరాన్మెంట్ (సీఎస్ఈ)నిర్వహించిన గ్రీన్ స్కూల్స్ ప్రోగ్రాం లో భాగంగా పలాస మండలం లోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జాతీయ హరితదళ క్లబ్ (ఎన్జీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ హిత కార్యక్రమాలకు గాను గ్రీన్ స్కూల్స్ పురస్కారానికి ఎంపికయ్యింది. మంగళవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో గల స్టేయిన్ ఆడిటోరియంలోని ఇండియా హాబిటేట్ సెంటర్లో జరిగిన కార్నివాల్ అవార్డుల ప్రధానోత్సవంలో సీఎస్ఈ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ నుంచి పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు,ఎన్జీసీ క్లస్టర్ కోఆర్డినేటర్ కొయ్యల శ్రీనివాసరావు అందుకున్నారు. జిల్లా విద్యాశాఖధికారి డా. తిరుమల చైతన్య,ప్రధానోపాధ్యాయులు ఎస్వీ.రమణారావు,తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ఆర్.బాలాశంకరం ఉపాధ్యాయ సిబ్బంది శ్రీనివాసరావు ను అభినందించారు.

## వేములపూడిలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం అవగాహన ర్యాలీ.



**నర్సీపట్నం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:**

నర్సీపట్నం మండలంలో వేములపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సును నిర్వహించి ర్యాలీ చేయడం జరిగింది. డాక్టర్ సుమ మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి క్యాన్సర్ రకరకాలుగా వస్తుందని ఇందులో ఎక్కువ యువతీ యువకులకు రావడం జరుగుతుందని అంతర్జాతీయ సమాజాన్ని సమీకరించే అవకాశం ఐక్యరాజ్యసమితి ఈ క్యాన్సర్ దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాన్సర్ బారిన పడిన వారికి మద్దతు చూపించడానికి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నాడు అనేక కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నాయని తెలిపారు. దూమపానం,మద్యపానం,గంజాయి వంటి మత్తు పదార్థాల వల్ల క్యాన్సర్ ఎక్కువగా వస్తుందని, యువత మత్తుకు అలవాటు పడి అనేక రకాల డ్రగ్స్ వాడడం వల్ల క్యాన్సర్ బారిన పడుతున్నారని, సరైన పౌష్టికాహారం కూడా తీసుకో లేకపోవడం వల్ల ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం అవగాహన నివారణ చికిత్సను ప్రోత్సహించడానికి ఫిబ్రవరి 4 న జరుపుకునే అంతర్జాతీయ దినోత్సవం గా 2008లో యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం గా ప్రకటించడం జరిగిందని, క్యాన్సర్ తో నివారించ దగిన బాధితుల అన్యాయాన్ని అంతం చేయడానికి అంతర్జాతీయ సమాజాన్ని సమీకరించే అవకాశం ఐక్యరాజ్యసమితి ఈ క్యాన్సర్ దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం అందులో భాగంగా ఈరోజు వేములపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ చేపట్టడం జరిగిందని తెలిపారు. వేములపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ ఎం ఆనంద్, ఎం ఎల్ హెచ్ పి ఎస్ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అమరవీరులకు నివాళులు అర్పించిన సిపిఐ నాయకులు.



**నర్సీపట్నం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్.**

జిల్లా 24వ మహాసభ సందర్భంగా ఆదివారం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణ మండపం వద్ద సిపిఎం పార్టీ జెండాను ఆవిష్కరించారు . అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాడు సర్దుబాటు పేరుతో వైసిపి ప్రభుత్వం ఆరంభించిన విద్యుత్ బిల్లులు పెరుగుదలపై ప్రస్తుత ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం బాదుడే బాదుడు అంటూ విమర్శించిందని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడి ప్రజలపై విద్యుత్ బిల్లులు పెంచుతూ భారం మోపిన విషయం తెలుసుకోవాలని అన్నారు. 17వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారం ప్రజలపై పడిందని రాజకీయాలకు అతీతంగా ప్రజలు విద్యుత్ భారంతో ఆందోళన చెందుతున్నారని దీనిపై తక్షణమే పరిశీలించి కూటమి ప్రభుత్వం విద్యుత్తు బిల్లులు తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడం మంచిది కాదని గతంలో స్మార్ట్ మీటర్లు బిగింపు పై నారా లోకేష్ స్పందిస్తూ స్మార్ట్ మీటర్లు బిగిస్తే బద్దలు కొట్టండి అని పిలుపునిచ్చారని అదే విధంగా మరి ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగిస్తూ ఉంటే టిడిపి ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ల వలన ప్రజలకు ఉపయోగం లేదని గతంలో ఇదే విషయాన్ని మీరు తెలియజేశారని అప్పుడు అన్నటువంటి మాటలకు కట్టుబడి ఉన్నారా లేదా మాటలు ఉపసంహరించుకున్నారా అని ప్రశ్నించారు. అలాగే సోలార్ విద్యుత్తు ఏర్పాటు పై లక్ష కోట్లు భారం పడుతుందని దీనిపై ప్రభుత్వం ఉలుకు పలుకు లేదని అన్నారు. సమగ్ర విచారణ చేసి కుంభకోణాలను బయటకు తీయాలని అలాంటిది లేకుండా అధాని బిజెపి బంధుత్వాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం పరిశీలిస్తున్నాం, చూస్తున్నాం అనే మాటలు అంటున్నారు తప్ప సమగ్ర విచారణ లేదని సమగ్ర విచారణ జరిపినట్లైతే అధాని వైసీపీ కుంభకోణం వైసిపి డొల్లతనం బయటపడుతుందని బిజెపితో అధాని చేతులు కలిపి ఉండడంతోనే ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవని అన్నారు. గత టిడిపి ప్రభుత్వం భూములు కుంభకోణాలను వైసీపీ ప్రభుత్వం విమర్శించిందని వైసీపీ ప్రభుత్వంలోనూ కూడా అనేక భూకుంభ కోణాలు జరిగాయని టిడిపి ప్రభుత్వం విమర్శించిందని దాని పై సిట్ వేసినప్పటికీ నేటికీ కూడా సరైన సమాధానం లేదని ఈ భూ కుంభకాణాల్లో ఉన్నవారిని బయటకు తీసి వారిపై సరైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. కుంభకోణంలో ఉన్నవారు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా శిక్షించాలన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని అభివృద్ధి చేయాలని దీంతో ఉత్తరాంధ్ర ప్రజలు అభివృద్ధి చెందుతారని కోరారు. పవన్ కళ్యాణ్ అల్లూరి జిల్లాలో సమస్యలపై తిరుగుతున్నారని గత 20 ,25 సంవత్సరాలుగా ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందలేదని ఇప్పటికైనా అభివృద్ధి చేసి ఏజెన్సీ ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావాలని అన్నారు. విశాఖ ఉక్కు కాపాడాలని విశాఖ ఉక్కు పై ప్రభుత్వ వైఖరి ఏంటో పూర్తిగా తెలియజేయాలని కూటమి ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. విశాఖపట్నంలో పరిశ్రమలను స్వాగతిస్తామని ఇప్పుడున్న విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడుతుండటంతో నాలుగు సంవత్సరాలుగా ఉద్యమాలు జరుగుతున్నాయని దీనిపై కూటమి ప్రభుత్వం నోరు మెదపకుండా నూతన ఉక్కు పరిశ్రమల గురించి తెలియజేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు . అలాగే మహిళకు అందిస్తానన్న ఉచిత గ్యాస్, బస్సు పథకాలు అమలు చేయాలని కోరారు. వైసిపి పార్టీ అసెంబ్లీని బాయ్ కాట్ చేయడం కాదని ప్రజల సమస్యలు తెలుసుకుని వారి బాధలను అసెంబ్లీలో వినిపించేలా తెలియజేస్తేనే ప్రజలు వేసిన ఓట్లకు అర్థం ఉంటుందని గతంలో వైసిపి ప్రభుత్వం అన్ని పథకాలు ఇచ్చినప్పటికీ ఎందుకు ఓడిపోయారో ఒకసారి తెలుసుకోవాలని వైసిపి పార్టీ బాధ్యతాయుతంగా ప్రతిపక్షంలో కూర్చుని ప్రజా సమస్యల గలాన్ని వినిపించాలని అన్నారు. అలాగే స్థానికంగా ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు విశాఖ ఉక్కును కాపాడాలని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు అడ్డుకొని ఆపాలని తెలియజేశారు . ఈ సందర్భంగా రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గిరిజన సమస్యల పై చర్చించారు. ఆదివాసీ గ్రామాలు ఎన్నో ఉన్నాయని సరైన రహదారి లేకపోవడంతో డోలీల పైనే రోగులను ఆసుపత్రికి తీసుకుని వెళ్లాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికీ 108 వంటి వాహనాలు వెళ్ళలేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని పవన్ కళ్యాణ్ ఆదివాసి గ్రామాలు పర్యటించడం మేము స్వాగతిస్తున్నామని ఆదివాసీ గ్రామాల్లో విద్యా , వైద్య , ఉపాధి సమగ్రంగా అందేటట్లు చూడాలని నర్సీపట్నం కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటు చేయాలని అన్నారు . ఐటీడీఏ ఏర్పాటు చేసి ఐటీడీఏలో ఐఏఎస్ ఆఫీసర్ ద్వారా పర్యవేక్షణ చేయాలని కోరారు. ఆదివాసి గ్రామాలైన దేవరపల్లి మండలం చింతలపూడి ప్రాంతంలో ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని గ్రామసభల్లో అనుమతులు లేకుండా ఎటువంటి ఒప్పందాలు లేకుండా అధాని ప్రాజెక్టు ఏర్పాటు చేసే ఒప్పందా లను రద్దు చేయాలని అన్నారు. ఆదివాసీలను కాపాడాలని నాన్ షెడ్యూల్ గ్రామాలకు రక్షణ కల్పించాలని జీడి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆదివాసి గ్రామాలను మైదాన గిరిజన ప్రాంత గ్రామాలను ఫిఫ్త్ షెడ్యూల్లో కలపాలని డిమాండ్ చేశారు.

## దుడ్డుఖల్లు పంచాయతీలో పారిశుద్ధ్య కార్యక్రమం.




**గుమ్మలక్ష్మీపురం. ఫిబ్రవరి 4, (మేజర్ న్యూస్).**

కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం దుడ్డుఖల్లు పంచాయతీ పరిధిలోగల కొత్తవలస, లోవ లక్ష్మీపురం, దొర జమ్ము గ్రామాలలో వీధి కాలువాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పంచాయితీ సర్పంచ్ నిమ్మక నీలావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సుందరయ్య కాలనీ, మేదరగండ, బుడ్డెమ్మ కర్జ, గ్రామాలలో వీది దీపాలను వేశారు. ఈ మేరకు సర్పంచ్ నీలావతి మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎటువంటి అంటు రోగాలు వ్యాపించకుండా పంచాయతీ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు ఈ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి, బిజెపి, ఎస్టి మోర్చ జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, ఉప సర్పంచ్ గోల.తిరుపతిరావు, వార్డు మెంబర్లు తోయక రంజిత్ కుమార్, బిడ్డక.సత్యనారాయణ, గుమ్మడి నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

## ముందుగా గుర్తిస్తే క్యాన్సర్ను పూర్తిగా నివారించవచ్చు

### -డిప్యూటీ వైద్యారోగ్య శాఖ అధికారిణి జ్యోతి

**రావికమతం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:**



క్యాన్సర్ ప్రమాదకర వ్యాధి అన్నది అపోహ మాత్రమేనని డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి జ్యోతి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా మండలంలో కొత్తకోట, రావికమతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారిని జ్యోతి మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ క్రమం తప్పకుండా చేసుకొవలన్నారు. దీనిలో క్యాన్సర్ లక్షణాలు బయటపడితే చికిత్స చేయించుకుంటే వ్యాధి పూర్తిగా నయమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి లు సురేఖ, రజిని డాక్టర్ రాజ్ కుమార్ ఆరోగ్య విస్తరణ అధికారులు సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకి వేములవలస గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**ఆనందపురం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్**

ఆనందపురం మండలంలో వెల్లంకి వేములవలస గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ అధికారి కె. అప్పలస్వామి , మండల వ్యవసాయ అధికారిని సంధ్య రత్న ప్రభ పాల్గొని, వరి పంట నారు మడులను సందర్శించారు. నాటు కోసం ప్రధాన పొలాన్ని సిద్ధం చేసుకునేటప్పుడు వరి నారు వయస్సు 25 నుండి 30 రోజులు మించకుండా చూసుకోవాలి. నాటు వేసే ముందు రెండు నుండి మూడు సార్లు వారం రోజుల వ్యవధిలో పొలాన్ని దమ్ము చెయ్యాలని. ఇలా చేస్తే కలుపు మొక్కలను పూర్తిగా నాశనం చేయొచ్చని తెలిపారు . చివరి దమ్ములో ఎకరానికి ఒక్క బస్తా డి ఎ పి (50 కిలోలు) ం యూరియ 10 కిలోలు ం మ్యూరేట్ ఆఫ్ పోటాష్ 10 కిలోలు చేసి నాటు వెయ్యాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ విస్తరణ అధికారి బి.స్వాతి, వెల్లంకి విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ జి . రమేష్ రైతులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న 20 మందిపై కేసు



**మునగపాక ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న 20 మందిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై పి ప్రసాద్ రావు తెలిపారు, ఎవరైనా సరే బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినట్లు దొరికితే కఠిన చర్యలు తప్పవని అన్నారు, అలాగే మండలంలో మద్యం గొలుసు దుకాణాలు( బెల్ట్ షాపులు) నిర్వహించిన కఠిన చర్య తప్పవని అన్నారు

## నర్సీపట్నం అమరాన్ బ్యాటరీ షాపులో చోరీ దర్యాప్తు ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు.



**నర్సీపట్నం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:**

నర్సీపట్నంలో సోమవారం రాత్రి సమయం లో నర్సీపట్నం మెయిన్ రోడ్ లో గల శ్రీ మారుతి ఆటో మార్ట్. ( అమరాన్ బ్యాటరీ) షాప్ యొక్క షెట్టర్ కు వేసిన తాళాలను పగలగొట్టి షాప్ లో నుండి 50 వేల రూపాయలు నగదును గుర్తు తెలియని దొంగలు దొంగలించికొని పోయారు. వచ్చిన ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు సిబ్బందితో కలిసి సదరు దొంగతనం స్థలం కు మరియు క్లూస్ టీమ్ సహాయం తో నేరం జరిగిన తీరును పరిశీలించి దొంగలని పట్టుకోవడానికి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

## పాడి వంతెన నిర్మాణం కోసం సహకరించండి - కొండగోకిరి దత్త పుత్రుడు

**కొయ్యూరు జనవరి 4మేజర్ న్యూస్ :**



కొండగోకిరి పంచాయతీ కొత్త పాడి,పాత పాడి గ్రామాలకు వెళ్ళే మార్గం మధ్యలో ఉన్న వంతెన పూర్తిగా కూలిపోయింది ఈ విషయం పై కొండగోకిరి దత్త పుత్రుడు సామాజిక సేవకుడు మురళి కృష్ణ టీడీపీ మాజీ ఎమ్మెల్యే పాడేరు ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి తో సమావేశం అయ్యి ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు రత్నంపేట పంచాయతీ, గోకిరి పంచాయితీ తో పాటు గా సుమారు 7 పంచాయితీ లు 25 గ్రామాలు రాకపోకలు సాగిస్తున్నారు అని తెలియజేశారు. ఈ విషయం పై ఈశ్వరి సానుకూలంగా స్పందించి తొందరలోనే వంతెన నిర్మాణం కోసం బడ్జెట్ కేటాయింపు చేయిస్తాను అని హామీ ఇచ్చారని మురళి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకిరి యువ సైన్యం సభ్యులు పాల్గొన్నారు

## రథసప్తమి సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న ధర్మాన కృష్ణ దాస్..



**నరసన్నపేట ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :**

మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణ దాస్ రథసప్తమి సందర్భంగా అరసవల్లి సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాల అందించారు. మాజీ శాసనసభ్యురాలు విశ్వసరాయి కళావతి, మాజీ డి సి సి బి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, నరసన్నపేట ఎంపీపీ అరంగి మురళీధర్, మాజీ జడ్పిటిసి చింతు రామారావు, పోలాకి ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగి నాయుడు, అప్పన్న నరసన్నపేట నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన కన్యకా పరమేశ్వరి శతజయంతి ముగింపు ఉత్సవాలు

**-మేళతాళాలతో పురవీధుల్లో వెండి రథంపై అమ్మవారి శోభయాత్ర.**









**అనకాపల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి శతజయంతి వేడుకల ముగింపు ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మండపంలో విఘ్నేశ్వర పూజ, రక్ష సూత్ర బంధనం, సూర్య నమస్కారాలు, ఉత్సవ ప్రారంభం నీరాజనాల మంత్రపుష్పం, హెూమ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వెండి రథంపై నగర తిరువీధుల్లో మేళతాళాలతో అమ్మవారు ఊరేగింపు శోభయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ ఊరేగింపులో దేవతమూర్తుల ఉత్సవ విగ్రహాలు ఉంచి పులి వేషాలు, నేల డాన్స్, కోలాటకం, పలు సంస్కృత కార్యక్రమాలు మహిళలయితే వాసవి మాత నామ సంకీర్తనలతో ఊరేగింపు నిర్వహించారు. పై కార్యక్రమాలు అన్ని రేజేటి శ్రీరామాచార్యులు, రేజేటి సీతారామాచార్యులు పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి వీర వెంకట సత్యనారాయణ మూర్తి బేబీ, కొడమంచిలి కమలాకర శ్రీరామ్ ప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట జయంతి ఉత్సవాల చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు,కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేఖ కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉపాధ్యక్షులు వుప్పల రవి రామ్ జవహర్, సహయ కార్యదర్శి గ్రంధి వి. వి.యుఎస్.మాణిక్యం, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం చేసిన దంపతులు





**చీపురుపల్లి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:**

జిల్లా కేంద్రంలో రెవిన్యూ శాఖలో అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఇరువురు భార్యాభర్తలు అవయవదానం చేసి అందరికి ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ ఉద్యోగులు స్వచ్ఛందంగా అవయవదానానికి ముందుకు రావడం అందరికి ఆదర్శనీయమని మానవీతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి వి గోవిందరాజులు అన్నారు. చీపురుపల్లి కి చెందిన మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం మండల తహశీల్దార్ నీల కూర్మానాధరావు, ఆయన సతీమణి కలెక్టర్ కార్యాలయంలో ఉప తహశీల్దార్ ఎం ఉమా కుమారీలు స్వచ్ఛందంగా అవయదానం చేసేందుకు అంగీకార పత్రాలను అందజేశారు. బి.వి.గోవిందరాజులు ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నేత్ర, అవయవదానం మహెూద్యమ కార్యక్రమానికి మేము సైతం అంటూ వారిరువురు అవయవాదానం దరఖాస్తులపై సంతకాలు చేసి అందజేయడం మరి కొంతమంది ఉద్యోగులకు స్పూర్తిదాయకమని గోవిందరాజులు అన్నారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు ముడిదాపు రాము ఉన్నారు.

## నేడు కే కోటపాడు రామాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం

**కే కోటపాడు ఫిబ్రవరి 4 :( మేజర్ న్యూస్)**

మండల కేంద్రంలోని రామాలయం వద్ద బుధవారం ఉదయం 8 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి క్యాంప్ మేనేజర్ ఎం అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి గ్రామ పెద్దల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న ఈ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం కంటి సమస్యలున్న మండలంలోని ఏ గ్రామానికి చెందిన వారైనా పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఆపరేషన్లకు అవసరమైన వారిని ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లకు తరలిస్తామని తెలిపారు.

## ఫుడ్ పార్క్ కార్మికుల శ్రమ దోపిడి

### -ఆందోళన బాట పట్టిన కార్మికులు



**చీపురుపల్లి ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్ :**

రాత్రి, పగలు కష్టపడి చేస్తున్న తమ శ్రమను ఫుడ్ పార్క్ గోదాము నిర్వాహకులు దోచుకుంటున్నారని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని పత్తికాయవలస గ్రామం వద్ద గల ఫుడ్ పార్క్ గోదాము కార్మికులు మంగళవారం నుంచి ఆందోళన బాట పట్టారు. ఏళ్ల తరబడి తమకు జరుగుతున్న అన్యాయానికి నిరసనగా గోడౌన్ ముందు నిరసన తెలుపుతూ లారీలను నిలిపివేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికులు విలేకరులతో మాట్లాడుతూ 2018 నుండి సుమారు 150 కుటుంబాల వారు ఇదే గోడౌన్ లో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వివరించారు. ఫుడ్ పార్క్ పరిసరాలలో గల పత్తికాయవలస, పాలవలస బెవరపేట, లింగాలవలస, బైరెడ్డిపేట తదితర గ్రామాలకు చెందిన 150 మంది కుటుంబాలు ఇదే గోడౌన్ పై ఆధారపడి కుటుంబాలతో జీవిస్తున్నారు. ప్రజా పంపిణీకి అవసరమైన బియ్యాన్ని లారీల నుండి లోడింగ్, అన్లోడింగ్ చేయడం వంటి పనులను నిర్వహిస్తున్నట్టు కార్మికులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక లారీ లోడింగ్, అన్లోడింగ్ కి రూ. 9,500 చెల్లించాల్సి ఉన్నప్పటికీ తాము పనుల్లో చేరే సమయానికి 2022 నాటికి రూ.3,270 మాత్రమే చెల్లించేవారన్నారు. తమ కష్టానికి తగిన ప్రతిఫలాన్ని చెల్లించాలంటూ గతంలో డిమాండ్ చేయడంతో ఆ మొత్తాన్ని రూ.ఐదువేలకు పెంచారని కార్మికులు వివరించారు. విజయనగరం వద్ద గల కె ఎల్ పురం, గజపతినగరం, గరివిడి మండలం కాపుసంభం, రాజం ప్రాంతాలలో గల ఫుట్ కార్పొరేషన్ గోదాముల్లో ఒక లారీ లోడు అన్లోడింగ్, లోడింగ్ లకు రూ.6,500 చెల్లిస్తున్నప్పటికీ ఇక్కడ కూడా నిర్వాహకులు రూ.5 వేలు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని వారు ఆరోపించారు. మిగిలిన ప్రాంతాల మాదిరిగానే పత్తికాయవలస గోడౌన్ వద్ద కూడా రూ.6,500 పెంచాలని డిమాండ్ చేస్తున్నట్లు కార్మికులు తెలిపారు. పలు రకాలగా తమకు రావాల్సి మొత్తాలను కూడా గోడౌన్ యాజమాన్యం చెల్లించడం లేదన్నారు. ప్రజా పంపిణీ బియ్యానికి సంబంధించి లోడింగ్ అన్లోడింగ్ సమయాల్లో చెల్లించవలసిన బిల్లింగ్ కూడా కార్మికులకు అందజేయడం లేదన్నారు. రోజంతా కష్టపడితే 500 రూపాయల కూలి కూడా గిట్టుబాటు అవ్వడంలేదని పేర్కొన్నారు. పనిచేసే ప్రాంతంలో ఎటువంటి ప్రమాదాలు జరిగిన కార్మికులను యాజమాన్యం పట్టించుకోవడంలేదని కార్మికులు ఆరోపించారు. కార్మిక సంఘం వద్ద గల కొద్దిపాటి నిధులతోనే ఆసుపత్రి ఖర్చులు భరించాల్సి వస్తుందన్నారు. ఇదిలా ఉండగా జొన్నల సీజన్ ప్రారంభం కావడంతో మిగిలిన గోడౌన్లలో లోడింగ్ కు 12 రూపాయలు అన్లోడింగ్ కి 12 రూపాయలు చెల్లిస్తుండగా నాలుగు రూపాయలు మాత్రమే చెల్లిస్తామంటూ, నచ్చకపోతే పని మానేయాలని యాజమాన్యం తమపై ఒత్తిడి తెస్తుందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా గల తమను విధుల్లోనుంచి తప్పించి ఇతర ప్రాంతాల నుండి కార్మికులను రప్పిస్తే తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు. గోడౌన్ యాజమాన్యం రామరాజు అందుబాటులో లేకపోయినప్పటికీ ఇన్చార్జిగా అక్కడ విధులు నిర్వహిస్తున్న రాము అనే ఇన్చార్జినకు తమ సమస్యలు చెప్పినా పట్టించుకోవడంలేదని కార్మికులు ఆరోపించారు. గోడౌన్ యాజమాన్యం మొండి వైఖరి కారణంగా సుమారు 150 కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఈ సందర్భంగా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు, అధికారులు తమ సమస్యలపై దృష్టి సారించి పరిష్కారం చేయాలని కార్మికులు కోరారు. వివరణ.... కార్మికుల సమస్యలకు సంబంధించి గోదాం ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న రాము ని వివరణ కోరగా గోడౌన్ లో పనిచేస్తున్న కార్మికులకు సంబంధించి రెండు నెలల క్రితం కాంట్రాక్ట్ ఒప్పందం కుదిరిందని, ఒప్పందం కుదిరిన మేరకే డబ్బులు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు.

## క్యాన్సర్ పై యూనిపై టు నోటిపై జాతీయ క్యాంపెయిన్ ప్రారంభం

### - ఆపోలో ఆధ్వర్యంలో క్యాన్సర్ పై వ్యతిరేక పోరాటం



**ఆరిలోవ , ఫిబ్రవరి 04, (మేజర్ న్యూస్)**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో క్యాన్సర్ సెంటర్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , ఇండియన్ మెడికల్ అసోసియేషన్ , రాష్ట్ర ఆంకాలజీ సంఘాలు సంయుక్తంగా అపోలో క్యాన్సర్ సెంటర్ ఆరిలోవలో 'యూనిపై టు నోటిపై' అనే జాతీయ క్యాంపెయిన్ ను ప్రారంభించారు. ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్. ఐ వాణి, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ మురళీ మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అపోలో క్యాన్సర్ సెంటర్స్ సీనియర్ మెడికల్, హేమేటో ఆంకాలజిస్ట్ డాక్టర్ రాకేష్ రెడ్డి బోయా, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్. వేంద్రపాటి ప్రదీప్, సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుమన్ దాస్, చీఫ్ రోబోటిక్, సర్జికల ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎంపీఎస్ చంద్ర కళ్యాణ్, డాక్టర్ జయశ్రీ, రేడియేషన్ ఆంకాలజిస్ట్, అపోలో క్యాన్సర్ సెంటర్స్ డాక్టర్ ఆదిత్య నారాయణ్, సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్, అపోలో క్యాన్సర్ సెంటర్స్, డాక్టర్ బ్రహ్మజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఘరానా మోసం పై భీమిలి పోలీసులకు ఫిర్యాదు

**భీమునిపట్నం, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :**

స్థానిక భవిరిశెట్టి గణేష్ ను నమ్మించి అతని భూమిని మరొకరికి అమ్మేసి, 15 లక్షలు స్వాహ చేసిన కరగాని మాధవి పై మంగళవారం బాధితుడు భీమిలి పోలీసులకు ఫిర్యాదు చేశారు. భవిరిశెట్టి గణేష్ తెలిపిన వివరాలు ప్రకారం.. కరగాని మాధవి భవిరిశెట్టి గణేష్ ని నమ్మించి అతనికి చెందిన 193.22 చదరపు గజాలు స్థలం మరొకరికి విక్రయించడం కాకుండా, భవనం నిర్మిస్తానని 15 లక్షలు తీసుకున్నట్లు చేప్పారు. భవిరిశెట్టి గణేష్ నమ్మివాని పేట లో సర్వే నెంబరు 75/6 లో 193.22 చదరపు గజాలు 05.10.2020 లో కొనుగోలు చేశారు. స్థలంలో భవనం తగిన అనుమతులు తీసుకొని నిర్మించేందుకు కరగాని మాధవి ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని వ్యవహారాలు చేసుకునేందుకు తనకు స్థలంపై పవర్ ఆఫ్ అటర్ని తీసుకున్నారు. భవనం నిర్మించేందుకు 15 లక్షలు నగదు తీసుకోవడం జరిగింది. నమ్మించిన కరగాని మాధవి తన పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా మరొకరికి విక్రయించి ఎదురు తిరిగింది. దింతో బాధితుడు భీమిలి పోలీస్ లను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## పలు గ్రామాల్లోని చెరువుల్లో చేప పిల్లలు విడుదల

**-చేప పిల్లల విడుదల చేసిన ఎఫ్ డి ఓ శ్రీదేవి, సొసైటీ ప్రెసిడెంట్ లక్ష్మణరావు లు...**

**-పాల్గొన్న కార్యదర్శులు కూర్మి నాయుడు, భాస్కరరావు, కీర్తి, నవీన్ కుమార్ లు...**

**-చేప పిల్లలు పెంపకంపై మత్స్య కారులు దృష్టి సారించాలి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:**

చేప పిల్లల పెంపకంపై మత్స్యకారులు దృష్టి సారించాలని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వై శ్రీదేవి అన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధి లోని చెరువుల్లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగముగా మత్స్యకారులకు రాయి తీపై సరఫరా చేసిన 1,33 వేల 420 చేప పిల్లలను మంగళవారం విడు దల చేశారు. ఈసందర్భంగా మత్స్య శాఖ అభివృద్ధి అధికారి శ్రీదేవి మాట్లాడుతూ శ్రీషిరిడి సాయి స్వదేశీ మత్స్య పారిశ్రామిక సహకార సంఘంకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా చేప పిల్లలను సొసైటీ సభ్యులకు రాయితీపై సరఫరా చేయడం జరి గిందన్నారు. ఎం ఎల్ సి కోడ్ అమలు లో ఉన్నందువల్ల అధికారులు, కమి టి సమక్షంలో కార్యక్రమం నిర్వహిం చడం జరిగిందన్నారు. గరుగుబిల్లి ఉద్దవోలు, దళాయివలస, పెద గుడబ, సన్యాసిరాజుపేట, తదితర గ్రామాల్లోని చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ దాసరి లక్ష్మణ రావు, పంచాయతీ కార్యదర్శులు చింతల వెంకట కురిమినాయుడు కుర్మినాయుడు,తిరుపతి భాస్కర రావు, నారంశెట్టి కీర్తి, నవీన్ కుమార్, గ్రామ మత్స్యసహాయకులు పి ప్రదీప్ కుమార్,నందివాడ శ్రీకాంత్,తదిత రులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గాలమ్మ గుడికి, నలుగురు నడిచే దారిని అడ్డుకొన్న మహిళ

### -రోడ్డు స్థలం ప్రభుత్వానిదేనని స్థానికులు ఆందోళన



**తగరపువలస, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :**

జీవీఎంసీ 2వ వార్డు తగరపువలస సంగివలస సబ్ డివిజన్ వలందపేట సర్వే నెంబరులు 25/6, 23/9లో రోడ్డు ని తనదేనని బంద్ చేయడంతో మంగళవారం స్థానికులు ఆందోళన చేశారు. ప్రభుత్వ రికార్డుల్లో అర కిలోమీటర్ 33 అడుగులు రోడ్డు బండి దారిగా ఉంది. స్థలం యజమానురాలు తన స్థలం అమ్మకంలో తూర్పు 25/6 రహదారిగా హద్దులు రాసి సంతకం పెట్టింది. రోడ్డు స్థలం సొంతంగా చెబుతున్న చిల్ల మహాలక్ష్మి రోడ్డు బందుతో రాకపోకలు బంద్ అయ్యాయి. వలంద పేట నుండి పాండ్రంగి రోడ్డుగా,. శ్రీ దుర్గాలమ్మ గుడికి రహదారి, స్మశానంకి, రజకులు వెళ్లే పరిస్థితి. ప్రభుత్వ రికార్డులో 33 అడుగులు రోడ్డుగా ఉండగా, మొత్తం రోడ్డును మహిళా ఆక్రమించింది. దీంతో స్థానికులు చోడిపల్లి గంగాధరరావు, నమ్మి సూరిబాబు, సి. హెచ్. నాగరాజు, కిలారి భార్గవ్, చందక సూరి, కొనాడ శ్రీను, కె.త్రినాధ రావు, సి. హెచ్. రాములమ్మ తదితర స్థానికులు ఆందోళనకు దిగారు. భీమిలి రెవెన్యూ అధికారులు స్థలముకు చేరుకొని పరిశీలించారు. రికార్డులు చూసి రోడ్డు స్థలముగా గుర్తించారు. రోడ్డు అడ్డంగిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్డు ఆక్రమించిన మహిళ 15 అడుగుల రోడ్డు ఇస్తామని అనడం ఆశ్చర్యం కలిగించి%శీ%ది. 33 అడుగుల రోడ్డు ను 15 అడుగులు రోడ్డు ఇస్తామనడం స్థానికులందరూ వ్యతిరేకించారు.

## జీవీఎంసీ బంగ్లామెట్ట ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం




**తగరపువలస, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :**

స్థానిక ఒకటవ వార్డు, జి వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట నందు ఉపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు, నరహరశెట్టి రమేష్ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు చాత్రోపాధ్యాయులు క్యాన్సర్ పై అవగాహన నాటకాన్ని ప్రదర్శించారు.కాన్సర్ గురించి అవగాహన పెంపొందించడానికి, దాని నివారణ, గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకు ప్రతీయేట ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంగా పాటిస్తారని ఈ రోజును యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ చే స్థాపించబడిందని, క్యాన్సర్ వల్ల అనారోగ్యం, మరణం గణనీయంగా తగ్గించటమే దీని లక్ష్యమని తెలియజేశారు. క్యాన్సర్ తో బాధపడుతున్నవారికి మద్దతు ఇవ్వడానికి ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంలో అనేక కార్యక్రమాలు అమలులో ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా మరణాలకు క్యాన్సర్ రెండవ ప్రధాన కారణమని ప్రతి సంవత్సరం లక్షలాది కొత్త కేసులు మరియు మరణాలు సంభవిస్తున్నాయని ఇది నిర్ధారణ అయిన వ్యక్తులను మాత్రమే ప్రభావితం చేయదు ఇది కుటుంబాలు, సమాజాలు మరియు మొత్తం దేశాలలో వ్యాపిస్తుందని మనం భవిష్యత్తు వైపు చూస్తున్నప్పుడు, ముఖ్యంగా తక్కువ మరియు మధ్య–ఆదాయ దేశాలలో క్యాన్సర్ కేసులు మరియు మరణాలలో అంచనా వేయబడిన పెరుగుదల, క్యాన్సర్ సంరక్షణ, నివారణ మరియు పరిశోధన చొరవలలో తక్షణ ప్రతిస్పందన అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఈగల సంజీవి, ఛాత్రోపాధ్యాయులు రాహేలు, కృష్ణవేణి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపీఠంలో ఘనంగా రధసప్తమి వేడుకలు

### -అశేష షేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోట నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో









పార్వతీపురం, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్ :

పార్వతీపురం సూర్యాపీఠం లో రధసప్తమి వేడుకలు మంగళవారం అశేష షేముషీనిధి బ్రహ్మశ్రీ వేమకోట నరహరి శాస్త్రి, కుమారుడు వివేక్ ఆధ్వర్యంలో సూర్యజయంతి (రథసప్తమి)వేడుకలు ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా సుప్రభాతసేవ, ప్రాతఃకాలార్చనసౌర దీక్షితులచే, దంపతులచే క్షీరాభిషేకం.ఉషా, పద్మినీ ఛాయా సమేత శ్రీ సూర్య భగవానుని కళ్యాణ మహోత్సవంకళ్యాణోత్సవంలో పాల్గొనునున్న భక్తులకు సౌరతీర్థ ప్రాశన, ప్రసాద వితరణ సాయంత్రం సహస్ర దీపాలంకారసేవశ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులచే భజన కార్యక్రమం నిర్వహించారు.వికాస తరంగిణి సభ్యులచే సామూహిక విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణలుఊంజల్ సేవ, పూలంగిసేవఅనంతరం నీరాజన మంత్రపుష్ప స్వస్తి వాచనములు అనంతరం సంవత్సర సౌరదీక్షాంత 52 ఆదివారముల పూర్ణాహుతి పై కార్యక్రమములలో పాల్గొను భక్తులు ముందుగా వారి గోత్రనామములనుశ్రీ సూర్యపీఠ ప్రాంగణములోగల కార్యాలయమందు భక్తులు సమయపాలన చేసి క్రమశిక్షణతో వ్యవహరించి, స్వయం కార్యకర్తలుగా సేవలందించి తరించ కోరికఉత్సవ నిర్వహణ కమిటీ, సూర్యసేన మరియు సూర్యయోగా సెంటర్ స్వామి సేవా సమితి, అయ్యప్ప సన్నిధానం, శ్రీసూర్యపీఠం సేవలందించారు. ఈ కార్యక్రమం లో మహిళలు భక్తులు పాల్గొని సూర్యనమస్కారాలు ఆచరించి తీర్థ ప్రసాదలను అందజేశారు.

## గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపుతాం ఎస్సై వెలమల ప్రసాదరావు




రామభద్రపురం మేజర్ న్యూస్

గంజాయి డ్రగ్స్ పై ఉక్కు పాదంమోపుతామని ఎస్సై వెలమల ప్రసాదరావు అన్నారు జిల్లా ఎస్పీ వాకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమం పై మండల పరిధిలో పాతరేగ గ్రామంలో మంగళవారం సాయంత్రం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని లైసెన్స్ లేనివారికి బైకు ఇవ్వరాదని డ్రింక్ చేసి వాహన నడపరాద నిఆయన సూచించారు మైనర్లకు బైకుఇస్తే వారి యొక్క తల్లిదండ్రులకు పై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు వాహనం నడిపేటప్పుడు లైసెన్సు హెల్మెట్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని గంజాయి ఏ ప్రాంతం ప్రభావం అవుతుందో వాటిపై ప్రత్యేకంగా నిఘాఉంచమని ఆయన తెలిపారు ఫైబర్ నేరగాళ్లు ఫోన్ వస్తే వారిపై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు బ్యాంకు నుండి ఫోన్ ఫోన్ చేస్తాన్నమని రాంగ్ కాల్స్ వస్తున్నప్పుడు మీ యొక్క ఆధార్ నెంబర్లు వాళ్లకు చెప్పవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆర్అప్పారావు సర్పంచ్ ప్రతినిధి గోట్టపు పైడిపు నాయుడు ఎంపీటీసీ పెద్దింటి రామానాయుడు ఎక్స్ ఎంపీటీసీ పెద్దింటి పైడిపునాయుడు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కోడిపందాలు ఆడుతున్న ముగ్గురు అరెస్టు



రావికమతం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:

కోడిపందాలు ఆడుతున్న ముగ్గురుని అరెస్టు చేసేమని కొత్తకోట ఎస్సై ఎం. శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలో నూకంబికా ఆలయం వెనుక కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు తమ సిబ్బంది తో గాలింపు చేపట్టగా కోడిపందాలు అడుతూ ముగ్గురు వ్యక్తులను కనుగొన్న మన్నారు. వీరినుంచి 2 కోళ్లు 502 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై చెప్పారు.

## ఆ మలుపు ప్రమాదాలకు పిలుపు



నరసన్నపేట ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:

నరసన్నపేట నుండి జమ్ము జంక్షన్ వైపు వెళ్లేందుకు ఉన్న మలుపు ప్రమాదాలకు పిలుపుగా మారింది. సర్వీస్ రోడ్డులోకి వెళ్లే కూడలి వద్ద ఏపుగా పెరిగిన పొదలు ఎదురుగా వస్తున్న వాహనాలను కనిపించకుండా అడ్డుకుంటున్నాయి. దాంతో వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి. అత్యధిక రద్దీ గల ఈ ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న ముళ్లపదలను తొలగించడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలు, ప్రయాణికుల వాహనాలు,ఆటోలు, ద్విచక్ర వాహనాల ప్రయాణికులతో అధిక రద్దీ కలిగే ఈ ప్రాంతంలో భారీ ప్రమాదం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఒమేగా హాస్పటల్ లో సంచార కేన్సర్ నిర్ధారణ కేంద్రం ప్రారంభం

### - ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గంటా



ఆరిలోవ, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరిలోవ హెల్త్ సిటీ లో ఉన్న ఒమేగా ఆసుపత్రిలో సంచార క్యాన్సర్ నిర్ధారణ పరీక్షా కేంద్ర వాహనాన్ని భీమిలి శాసనసభ్యుడు గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో క్యాన్సర్ పై అవగాహన తక్కువని, ఇటువంటి పరిస్థితులులో సంచార వాహనం సేవలు గ్రామీణ ప్రాంతాలుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఒమేగా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవిశంకర్ మాట్లాడుతూ సంచార వాహనం లో మమ్మోగ్రఫీ, పాప్ స్మియిర్, అల్ట్రాసౌండ్, మెడికల్ ఆనోకలజీ కన్సల్టెషన్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. నేటి నుండి రెండు నెలలు 50 స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించి క్యాన్సర్ ను ముందుగా నిర్ధారించుతామన్నారు. ప్రపంచం లో ప్రధాన వ్యాధులులో క్యాన్సర్ ఒకటిగా మారడం విచారకరని, ప్రారభం దశలో ఈ వ్యాదిని గుర్తిస్తే నయం చేయడం సులువవుతుదన్నారు. ఒమేగా వైద్య బృందం, కాన్సర్ వ్యాధిని జయించిన వారు కుటుంబ సభ్యులతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రచురణార్థం మిత్రులారా!

మేజర్ న్యూస్, ఫిబ్రవరి 4:

ప్రపంచ క్యాన్సర్ దినం సందర్భంగా ప్రభుత్వ ఉమెన్స్ జూనియర్ కాలేజీలో






నర్సింగరావు అధ్యక్షతన క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగింది. ఈ సందర్భంగా (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఐ వాణి మాట్లాడుతూ క్యాన్సర్ నివారణ కార్యక్రమం చాలా ముఖ్యమైనదని దానికి ప్రతి ఒక్కరు వ్యాక్సిన్స్ వేయించుకోవాలని తెలియజేశారు. ప్రసూతి విభాగం అధికారిని సంధ్యా దేవి గారు మాట్లాడుతూ క్యాన్సర్ గర్భాశయ ముఖ ద్వారం చెకింగ్ ద్వారా మాత్రమే తెలుసుకోగలమని కేజీహెచ్ హాస్పిటల్ లో ఉచితంగా నిర్వహిస్తామని ముందుగా అపాయింట్మెంట్ తీసుకొని ఈ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. సౌమిని మాట్లాడుతూ ప్రతి ఒక్క పిల్లలు వ్యాక్సిన్ వేసుకోవాలని పిలుపునిచ్చారు. హరిక వారితో కలిసి డాక్టర్స్ బృందం విచ్చేశారు కాలేజీ ప్రిన్సిపల్ గారు క్యాన్సర్ పైన వాళ్ళ మిత్రులకు అనుభవాన్ని పంచుకున్నారు క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాంలో దాదాపు 1000 మంది మహిళలు పాల్గొన్నారు ప్రతి నెల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో పరీక్షలు జరుగుతున్నాయని నాయకులు తెలియజేశారు. ఇట్లు నరసింగరావు

## అత్యంత వైభవంగా మేడివాడ ఆంజనేయ స్వామి వార్షికోత్సవం

రావికమతం ఫిబ్రవరి 4 మేజర్ న్యూస్:

మేడివాడ ఆంజనేయస్వామి 41 వ వార్షికోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వందల్యాప్నం నిర్వహించిన ఎడ్లబండ్ల ఎగోట్లు ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాలకు చెందిన 15 బళ్ళు



ఈ పోటీలలో పాల్గొన్నయి. విజేతలు అయిన పరవాడ నాయుడు అర్జనగిరి, బండారు హిమతేజ కే ఎల్ బి పట్నం, సిద్ధివినాయక వల్లంపూడి,నేమల నరేష్, పైడితల్లమ్మ లెక్కలవానిపాలెం, ముమ్మిన శివతేజ నరసయ్యపేట, అభయాంజనేయ సింహాద్రిపురం, పడాల మహేష్ నీలకంఠపురంలకు చెందిన బళ్ళు విజేతగా నిలిచేయి వీరికి ఉత్సవ కమిటీ నగదు బహుమతులు అందజేశారు. పట్నాల బ్రహ్మాజీ తదితరులు స్వామివారికి వెండి పళ్లెం వితరణ గా అందజేసేరు.

## 13 వ వార్డు లో ఎమ్మెల్యే పేరుతో ఆక్రమణలు

### - ప్రభుత్వ స్థలాల పైనే దేశం నేతల కన్ను

ఆరిలోవ, ఫిబ్రవరి 04, మేజర్ న్యూస్



జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలోగల పైనాపిల్ కాలనీ సిఐడి ఆఫీస్ కి వెళ్లే దరి, జే ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ కాలనీ పక్కన సుమారు 100 గజాల లోపు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్థానిక టిడిపి నాయకురాలు పుష్ప ఎమ్మెల్యే అండతో లక్షల విలువైన స్థలాన్ని కబ్జా చేసి ఆ స్థలంలో నిర్మాణం చేపట్టి, అమ్ముకొనుటకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్న ఆ స్థలం వైపు, జీవీఎంసీ అధికారులు గాని, రెవెన్యూ అధికారులు గానీ కన్నెత్తి చూడక పోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగుదేశం పార్టీలో తిరుగులేని ఎమ్మెల్యేగా పేరు ప్రఖ్యాతులుగాంచిన విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పేరు ఉపయోగించుకుని కబ్జాలు చేస్తుండడంతో కొందరు టిడిపి నాయకులు, అభిమానులు తట్టుకోలేకపోతున్నారు. స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్దామని పార్టీ కార్యాలయం వద్దకు వెళ్తే ప్రధాన టిడిపి నాయకులు ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని కొందరు వాపోయారు. ఎమ్మెల్యే కు తెలియకుండా టిడిపి నాయకులు ఇంటి యాజమాన్లు దగ్గర పై అదనపు అంతస్తులకు లక్షల్లో వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ కబ్జాకు గురైన స్థలంపై వీఆర్వో లు గంగరాజు, దొర వివరణ కోరగా ఎమ్మెల్యే కట్టుకోమన్నారంటూ పొంతన లేని సమాధానం ఇచ్చారు. ఈ విషయమై మాట్లాడిన వెంటనే కబ్జాదారులు విలేకరులకు ఫోన్ చేయడం మొదలుపెట్టారు. దీని బట్టి చూస్తే స్థానిక టిడిపి నాయకుల అండదండలతో ఈ నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తుంది. ఇటువంటి వాటిపై ఎమ్మెల్యే దృష్టి సారించి ఆ ప్రభుత్వ స్థలంలో స్థానికులకు ఉపయోగపడే విధంగా ఓపెన్ జిమ్ గాని, సామాజిక భవనం గాని నిర్మించాలని, జీవీఎంసీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి వెంటనే ఈ షెడ్డును తొలగించి, ఆ స్థలంలో ప్రభుత్వ బోర్డును పెట్టాలని స్థానికులు కోరారు. 13వ వార్డు టిడిపి నాయకుల పై ఎమ్మెల్యే దృష్టి సారించి పార్టీకి చెడ్డ పేరు తెస్తున్న టిడిపి నాయకులను దూరం పెట్టాలని పలువురు కోరారు.

## రైతులు అందరికీ గుర్తింపు కార్డులు - ఆర్ డి ఓ వి.వి.రమణ

నక్కపల్లి : మేజర్ న్యూస్, ఫిబ్రవరి 4:

వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి రైతులకు సహాయపడటానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని నిర్ణయించడం జరిగిందని ఆర్డీవో వివి



రమణ తెలిపారు. ఇందుకు సంబంధించి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వ్యవసాయ సిబ్బందితో మాట్లాడారు.ఈ ప్రక్రియలో భాగంగా, రైతులకు ఆధార్ తరహా 11 అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యను అందించడానికి "ఫార్మర్ రిజిస్ట్రీ"ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు ఆధార్ తరహా ఐడీ కార్డులను అందజేస్తామని చెప్పారు.ఈ ప్రత్యేక గుర్తింపు సంఖ్య రైతులకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది వ్యవసాయ రుణాలను పొందటానికి, పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ,పంట నష్టపరిహారం,పంటల బీమా తదితరాలు అర్హులైన వారికే చేరేలా సహాయపడుతుందని తెలిపారు. ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను సులభతరం చేస్తుంది అన్నారు.మండలంలోని అన్ని రైతు సేవాకేంద్రాల్లో ఈ ఐడీ నెంబరు నమోదు చేసుకోవచ్చు సూచించారు.ఈ కార్యక్రమము లో వ్యవసాయ సహాయ సంచాలకులు ఉమా ప్రసాద్ ఫార్మర్ రిజిస్ట్రీ కోసం వాటి అవ్వస్యకత కోసం వివరించడం జరిగింది. ఈ నమోదు ప్రక్రియ ను రెవెన్యూ సిబ్బంది తో అనుసంధానం చేయాలని ఆర్ డి ఓ సూచించారు. ఆర్ఐ కన్నబాబు ఉన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర హోంమంత్రి అనిత

నక్కపల్లి,మేజర్ న్యూస్, ఫిబ్రవరి 4:

రథసప్తమి పర్వదినం సందర్భంగా ఉపమాక వెంకన్న స్వామిని దర్శించికున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా దర్శనానికి వచ్చిన ఆమెకు పార్టీ కార్యకర్తలు నాయకులు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్





ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు తోపాటు పురోహితులుఆలయ మర్యాదలతో మంత్రికి స్వాగతం పలికారు. ఈ మేరకు హోం మంత్రి అనిత కుమారుడు నిఖిల్ తో కలిసిఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి,అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురహితులుమంత్రికి ఆశీర్వచనం చేసి,స్వామివారి తీర్థ, ప్రసాదాలు అందజేశారు. ఆమెతోపాటు పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మాజీ జడ్పిటిసిలు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, జిల్లా బీసీ సెల్ నాయకులు గింజల లక్ష్మణరావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, టిడిపి నాయకులు అయినంపూడి అప్పలరాజు, తోలేటి శ్రీను ,కొప్పిశెట్టి జగదీష్, గుద్దడి సత్తిబాబు,( కర్రీ) వెంకట సత్యనారాయణ( కేవీ), అల్లాడ సన్యాసిరావు, తాతారావు, బీసీ నాయకులు కోసూరి శీను, కొప్పిశెట్టి వీరబాబు తదితరులు ఉన్నారు.





## వైభవంగా కాత్యాయనీ వ్రతము

లక్కవరపుకోట, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్

మండలములోని ఎల్ కోట మేజర్ పంచాయతీ సంగం వీధిలో గల గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మా తల్లి ఆలయములో మంగళ వారం రథసప్తమీ సందర్భముగా కాత్యాయనీ మాత వ్రతము వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో గ్రామస్థులు వైభవంగా నిర్వహించారు ఈ సందర్బంగా కాత్యాయనీ మాత గొప్ప ధనాన్ని ఈమెను పూజిస్తే ట్కస్త్రీ ప్రి ట్రీలకు కలిగే శుభ ఫలితాలని శ్రీ హరి శర్మ వివరించారు పెళ్లి కానీ వారికీ కుజదోషం వున్నా వారికీ ఇతర సమస్యలతో భాద పడే వారు అమ్మవారిని పూజిస్తే దోశాలు అన్ని తొలగి మంచి జరుగుతుంది అని తెలిపారు అలాగే రథ సప్తమి యొక్క విశేషాన్ని భక్తులకు తెలియజేసారు.

## అరకులోయ ఎమ్మెల్యే మత్స్యలింగంకు సన్మానం



అరకులోయ, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:

అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగంకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అనుబంధ విభాగాల అధ్యక్షులు మంగళవారం ఘనంగా సన్మానించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షుడు రేగబోయిన.స్వామి,వైయస్సార్సీపి రైతు విభాగం అధ్యక్షుడు ఆర్.రామన్నదొర ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి సత్కరించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అనుబంధ విభాగాల అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా నియమితులైన స్వామి,రామన్నదొర శాసనసభ్యుడితో స్థానిక క్యాంప్ కార్యాలయంలో కలిసి పలు అంశాలపై చర్చలు జరిపారు.అసెంబ్లీ అనుబంధ విభాగం అధ్యక్షులుగా నియమితులైన ఇద్దరు నూతన అధ్యక్షులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అసెంబ్లీ అనుబంధ విభాగం అధ్యక్షులను ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూరు.గంగన్న దొర,పెంటమ్మ,గణేష్, అన్నపూర్ణ దేవి, సింహాద్రి, గంగరాజు, మజ్జి.గంగన్న, చిన్నారావు,కొండబాబు,రామ్ నాయుడు,ప్రసాద్, భీమయ్య, సన్యాసి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెముడులో ఎక్సైజ్ దాడులు

మక్కువ, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:-

పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం, చెముడు గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎక్సైజ్ దార్లు నిర్వహించారు . గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మద్యం అక్రమంగా విక్రయిస్తున్నట్టు సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. దాడులు విషయం ముందుగా తెలియడంతో సదరు వ్యక్తి అక్రమ మద్యాన్ని వేరేచోటకి తరలించినట్టు తెలిసింది. సదుర వ్యక్తి గ్రామంలో విచ్చలవిడిగా అక్రమ మద్యం విక్రయిస్తున్నట్టు ఆరోపణలు బలంగా ఉన్నాయి. దీనిపై ఎక్సైజ్ అధికారులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



## మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన ఎంఈఓ 2

సారవకోట, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:

అలుదు ఎంపీపీ పాఠశాల లో మధ్యాహ్న భోజనం మంగళవారం ఎంఈఓ టు భూలక్ష్మి తనిఖీ చేశారు అనంతరం వంట సిబ్బందిని కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు

## మరోసారి రఘువర్మను గెలిపిద్దాం

### - ఏపీటీఎఫ్ జిల్లా అకడమిక్ కమిటి కన్వీనర్ కరుణాకర్



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:

ఉపాధ్యాయులమంతా ఏకమై మరోసారి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులుగా పాకల పాటి రఘువర్మను గెలిపించుకుద్దామని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అకడమిక్ కమిటీ కన్వీనర్ లఖినాన కరుణాకర్ అన్నారు. ఆయన మంగళవారం స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల తన పదవీకాలంలో ఉపాధ్యాయ సంక్షేమం కోసం మండలిలో తన గొంతు వినిపించి ఉపాధ్యాయ పక్షపాతిగా అందరి ప్రశంసలు అందుకున్నారని, ఉపాధ్యాయలకు వ్యతిరేకంగా గత ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం నూ నిరసన తెలిపారని, ఉపాధ్యాయుల ధర్నా కార్యక్రమాలలో భాగస్వామ్యం అయి సమస్యల పరిష్కారం కోసం రఘువర్మ కృషి చేశారని ఆయన అన్నారు. నీతి, నిజాయితీలకు మరో పేరుగా నిలచి, పోరాట యోధుడుగా పేరుపొందిన పాకలపాటి రఘువర్మని ఉద్యోగ ఉపాధ్యాయ సంక్షేమం కోసం మరోసారి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసన మండలి సభ్యునిగా గెలిపించాలని ఉపాధ్యాయులలను కోరారు.

## గంజాయి రవాణాపై ఉక్కు పాదం మోపుతాం

### ఎస్సై వెలమల ప్రసాదరావు

రామభద్రపురం, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:-

గంజాయి డ్రగ్స్ పై ఉక్కు పాదంమోపుతామని ఎస్సై వెలమల ప్రసాదరావు అన్నారు జిల్లా ఎస్పీ వాకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమం పై మండల పరిధిలో పాతరేగ గ్రామంలో మంగళవారం సాయంత్రం గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని లైసెన్స్ లేనివారికి బైకు ఇవ్వరాదని డ్రింక్ చేసి వాహన నడపరాద నిఆయన సూచించారు మైనర్లకు బైకుఇస్తే వారి యొక్క తల్లిదండ్రులకు పై కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు వాహనం నడిపేటప్పుడు లైసెన్సు హెల్మెట్ ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని గంజాయి ఏ ప్రాంతం ప్రభావం అవుతుందో వాటిపై ప్రత్యేకంగా నిఘాఉంచమని ఆయన తెలిపారు ఫైబర్ నేరగాళ్లు ఫోన్ వస్తే వారిపై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు బ్యాంకు నుండి ఫోన్ ఫోన్ చేస్తాన్నమని రాంగ్ కాల్స్ వస్తున్నప్పుడు మీ యొక్క ఆధార్ నెంబర్లు వాళ్లకు చెప్పవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆర్అప్పారావు సర్పంచ్ ప్రతినిధి గోట్టపు పైడిపు నాయుడు ఎంపీటీసీ పెద్దింటి రామానాయుడు ఎక్స్ ఎంపీటీసీ పెద్దింటి పైడిపునాయుడు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వంతో దాతలు క్యాన్సర్ వ్యాధి రోగికి ఆదుకోండి

సారవకోట, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:

సారకోట మండలం కరటసింగి జగన్నాధపురం గ్రామానికి చెందిన కిల్లి సింహాచలం దంపతులు కుమారుడు ధనుష్ అనే వ్యక్తి పుట్టుకతో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు ఈ దంపతులకు ఇద్దరు సంతానం కుమార్తె ఈ వ్యాధితో చనిపోగా కుమారుడు క్యాన్సర్ వ్యాధితో విశాఖపట్నం ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు కూలీ పనులు చేసే జీవనం సాగించే ఈ దంపతులు అప్పులు చేసి 25 లక్షలు వరకు ఖర్చు చేశారు వ్యాధి నయం అవడానికి 45 లక్షలు వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్తున్నారు అందుకు మానవత్వంతో దాతలు ఈ రోగికి ఆదుకోవాలని కోరుతున్నారు ఈ ఫోన్ నెంబర్ కి సంప్రదించాలని కోరారు ఫోన్ నెంబర్లు 77 93926097 మరియు 77 94006097.

## ప్రపంచ క్యాన్సర్ వ్యాధి దినోత్సవం పై ర్యాలీ



సారవకోట, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:

ప్రపంచ క్యాన్సర్ వ్యాధి దినోత్సవం సందర్భంగా బొంతు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సుస్మిత సుధారాణి ఆరోగ్య కేంద్రం ఏరియా పరిధి గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు క్యాన్సర్ వ్యాధిపై ప్రజలు ముందు జాగ్రత్తలు కోసం నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు దీనిపై నినాదాలు అవగాహనలో తో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది బెన్ని బాబు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పోలమ్మ తల్లి సన్నిధిలో మహా అన్న సమారాధన

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ :

రథ సప్తమి పర్వదినం,శ్రీ గోదావరి పోలమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రం సంతబొమ్మాళి పోలమ్మ తల్లి ఆలయం సన్నిధి లో మంగళవారం మహా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఏటా రథ సప్తమి రోజున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం 31ఏళ్ళ నుంచి కొనసాగుతుంది. పోలమ్మ తల్లి ఆలయ కమిటీ బృందం ఆధ్వర్యంలో సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ కి చెందిన ప్రజలు సంఘటితంగా తమ వంతు సహాయ సహకారాలు అందించి ఈ కార్యక్రమం ను





ఘనంగా నిర్వహించారు. అలాగే దండుగోపాలపురం, తాళ్లవలస, చిన్న తుంగా%శీ%, సవరపేట,వడ్డివాడ, కోటబొమ్మాళి, గ్రామాల నుంచి దాదాపు 6వేల మంది పైబడి భక్తులు ఈ అన్న సమారాధన లో పాల్గోని అమ్మవారి ప్రసాదం స్వకరించారు. అలాగే స్థానిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్టేషన్ సిబ్బంది, తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, ఉపాధి సిబ్బంది అమ్మవారి ప్రసాదం ఆరగించారు.భక్తులు రద్దీ ని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఆరు ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలు, యువతీ యువకులు గ్రామస్తులు అమ్మవారి కి సేవలు అందించి తరించారు . ఈ సందర్బంగా సాయంత్రం అమ్మవారి సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించారు.

## బాలుని వైద్యానికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సాయం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ :

పిన్ని వయసులో న్యూరోపతి వ్యాధి తో బాధపడుతున్న కాపుగోదయవలస గ్రామానికి చెందిన యవంత్ అనే పదేళ్ల బాలునికి హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సాయం అందించింది.గత కొన్ని రోజులు గా విశాఖపట్నం ఆసుపత్రి లో




చికిత్స పొందుతున్న బాలుని దీన గాథ హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు దృష్టి కి రావడం వారంతా స్పందించి 70వేల రూపాయలు బాధిత బాలుని కుటుంబానికి చికిత్స పొందుతున్న ఆసుపత్రి కి వెళ్లి అందించారు.

## పియుసి చైర్మన్‌గా కూన రవికుమార్

ఆమదాలవలస, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని ఫైనాన్షియల్ కమిటీలను మంగళవారం శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల సమితి ( పి యు సి) చైర్మన్ గా ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే పిఎసి అధ్యక్షు లుగా పులపర్తి రామాంజనేయులు, అంచనాల కమిటీ అధ్యక్షునిగా వేగుళ్ళ జోగేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే 175 మంది శాసన సభ్యుల నుంచి 9 మంది నీ సభ్యులుగాను, రాష్ట్ర శాసన పరిషత్ 58 సభ్యుల నుంచి ముగ్గురుని సభ్యులుగా నియమించారు. దీంతో శాసనసభలో మూడు ఫైనాన్షియల్ కమిటీలు ఏర్పాటు చేస్తూ స్పీకర్ ఉత్త ర్వులు జారీ చేశారు.



## రథసప్తమి సందర్భంగా భావనపాడు తీరంలో పోటెత్తిన జనం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 4,మేజర్ న్యూస్ :

మండలంలో సముద్ర తీర ప్రాంతాలలో రథసప్తమి పర్వదినం పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజలు చేస్తూ , సముద్ర స్నానాలు ఆచరించారు. సముద్ర తీరానికి అధిక సంఖ్యలో మహిళలు చేరుకొని సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సూర్య నమస్కారాలు చేశారు.రథసప్తమి సూర్య జయంతి సందర్భంగా భక్తులు సముద్ర స్నానాలకు మంగళవారం భావనపాడు తీరంలో పోటెత్తారు. వేకువజాము నుంచే భక్తులు సముద్ర స్నానాలకు వెళ్లి స్నానాలు ఆచరించారు. సముద్రతీరాన సూర్య భగవంతుడుకి ఇష్ట ప్రదమైన పాయసము, పొంగళ్ళు వంట చేసి నివేదన చేసి మొక్కులు సమర్పించుకున్నారు. సముద్ర తీరంలో ఇసుక తో లింగాలు చేసి సూర్యభగవానుడు కు, గంగమ్మ తల్లికి విశేష పూజలు నిర్వహించారు. భావనపాడు సముద్రతీరంలో





ఉన్న నవగ్రహ ఆలయాల్లో సూర్య భగవానుడికి ప్రత్యక్షంగా అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీపురం కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, సంతబొమ్మాళి పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో సీతానగరం శ్రీ సీతా రామాలయంలో, కోటపాడు జగన్నాథ స్వామి ఆలయంలో బోరుభద్ర మర్రిచెట్టు తొర్రలో వినాయక స్వామి ఆలయంలో, చొక్కరవానిపేట లో రుక్మిణి సత్యభామ రాధా వేణుగోపాల స్వామి దేవాలయంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయాల వద్దవేద పారాయణలు, సూర్యనారాయణ లలిత విష్ణు సహస్రనామ పారాయణ లు భక్తులు సమూహంగా నిర్వహించారు. మండలంలో దేవాలయాలు సముద్రతీరము భక్తులతో కిటకిటలాడాయి. అలాగే మండలంలో సున్నాపల్లి, మూలపేట, లింగూడు, మేఘవరం, జగన్నాధపురం, మరువాడ తదితర తీరాలలో స్త్రీలు, యువకులు, భక్తులు అధిక సంఖ్యలో సముద్ర స్నానాలు చేసి కేరింతలు కొట్టారు. భావనపాడు సముద్రతీరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మెరైన్ పోలీసులు ఆధ్వర్యంలో భద్రత ఏర్పాటు లు చేశారు.

## శ్రీ నీలమణి దేవి(పాతపట్నం అమ్మ తల్లి)కి సామూహిక మొర్రాటలు

సారవకోట, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:

కిన్నెరవాడ గ్రామంలో నూతనంగా నిర్మించి సోమవారం ప్రతిష్ట చేయించినశ్రీ నీలమణిదేవి పాతపట్నం అమ్మ తల్లి ఆలయం కు భక్తులు మంగళవారం సామూహికంగా మేళతాల మంగళ వాయిద్యాలతో గ్రామ ప్రజలు బాగోగుల కోసం చల్లగా దీవించాలని మురాటలతో చల్లదనంచేపట్టారు ఈ గ్రామంలో గత మూడు రోజుల నుండి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం 55వ యాత్ర ఉత్సవాలు కొనసాగుతున్నాయి ప్రతిరోజు వినోద కార్యక్రమాలు సాంస్కృతిక సాంఘిక నాటక రంగ కళా ప్రదర్శనలు కళాకారులచే ప్రదర్శింపబడుతున్నాయి కార్యక్రమాలు సర్పంచ్ పంచి రెడ్డి పద్మావతి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి.



## కేన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి

### - ప్రభుత్వం ఎంత ఖర్చు ఆయిన భరిస్తుంది - ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల




బొబ్బిలి, ఫిబ్రవరి 4, మేజర్ న్యూస్:

ప్రజలకు కేన్సర్ పై అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ గేదెల శశి భూషణరావు తెలిపారు. ఈ మేరకు కేన్సర్ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి ఆవరణ లో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరూ కేన్సర్ పై భయ పడాల్సిన అవసరం లేదని చెప్పారు. ప్రభుత్వం కేన్సర్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు

### బాడీ బిల్డింగ్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన,ఎమ్మెల్యే బేబీనాయన

బొబ్బిలి, ఫిబ్రవరి 04: మేజర్ న్యూస్:

చీకటి పాలకుల సామ్రాజ్యాన్ని చీల్చి, కాషాయ కాంతులతో,హిందువుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపిన, హైందవ సామ్రాజ్య చక్రవర్తి, ఛత్రపతి శివాజీ మహరాజ్ జన్మదినం సందర్భంగా, హనుమాన్ దీక్షా సేవా సమితి ఆధ్వర్యంలో, ఈనెల 19న,బొబ్బిలి రాజా కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న, జోనల్ బాడీ బిల్డింగ్ కాంపిటేషన్ పోస్టరును ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) నిన్న బొబ్బిలి కోటలో ఆవిష్కరించారు. ముగడ అనిల్, పొట్టేలు రవి,మరియు హనుమాన్ దీక్షా సేవా సమితి యువత కలిసి ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో పాల్గొనేందుకు 5 జిల్లాలు,విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం నుండి, సుమారు 150 మంది బాడీ బిల్డర్లు రానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

